




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 16 అక్టోబర్ 2025 పేజీలు 10


# నగర వ్యాప్తంగా రోడ్డు సేఫ్టీ డ్రైవ్

● డే, నైట్ కొనసాగుతున్న పనులు ● నేటి వరకూ 15,925 గుంతలను పూడ్చివేత





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ట్రాఫిక్ జామ్ లు లేకుండా, నగర పౌరుల ప్రయాణం సజావుగా జరిగేలా చూసేందుకు ఉద్దేశించిన రోడ్డు సేఫ్టీ డ్రైవ్ ముమ్మరంగా సాగుతుంది.

వర్షాలు తగ్గుముఖం పట్టడంతో జీహెచ్ఎంసీ రోడ్డు సేఫ్టీ డ్రైవ్ మరింత వేగిరం చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ వంద శాతం గుంతలు పూడ్చడం పై ప్రత్యేక దృష్టి పెట్టారు.రోడ్డు భద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్లు, రోడ్ల మరమ్మత్తు పనులు, ప్యాచ్ వర్క్ పనులు, కవర్ రీప్లేస్మెంట్లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి. కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల మేరకు మేరకు జీహెచ్ఎంసీ మెయింటెన్స్ చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ క్షేత్ర స్థాయిలో డ్రైవ్ ను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు.అక్టోబర్ 15వ తేదీ నాటికి నగరంలో మొత్తం 18,087 గుంతలు గుర్తించడం జరిగింది. వాటిలో 15,925 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. ఇప్పటి వరకు 805 క్యాచ్ పిట్స్ రిపేర్లు, 388 కవర్ రీప్లేస్మెంట్లు, 18 సెంట్రల్ మీడియన్ మరమ్మతులు పూర్తి అయ్యాయి.జోన్ల వారీగా వివరాలు : ఎల్.బి.నగర్ జోన్లో 3,032 గుంతను, చార్మినార్ జోన్లో 2,415, ఖైరతాబాద్ జోన్లో 2,433, శేరిలింగంపల్లి జోన్లో 1,763, కూకట్పల్లి జోన్లో 2,508, సికింద్రాబాద్ జోన్లో 3,774 మొత్తం 15,925 గుంతలను పూడ్చడం జరిగింది. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో, నగర ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా , ట్రాఫిక్ జామ్ లు కాకుండా రోడ్డు మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు.

# శేరిలింగంపల్లి జోన్‌లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఓసిలు జారీ చేయబడును

● ఇక్కడ ప్రభుత్వ నియమ, నిబంధనలు వర్తించవు ● ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు నిర్మించిన ఓ.సి.లు జారీ చేయడం పక్కా! ● మమ్మలి ఎవరు ఆపేది అంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులు




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అవినీతి అక్రమాల్లో మొదటగా వినిపించే శాఖ మున్సిపల్ , ప్రథమంగా జి.హెచ్.ఎం.సి టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి , అక్రమాలు అన్ని, ఇన్ని కావు టౌన్ ప్లానింగ్ విభాగంలో జరిగే అవినీతి, అక్రమాలపై గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా మీడియాలో కథనాలు రాని రోజు అంటూ లేదు. జి.హెచ్.ఎం.సి. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని సర్కిల్ 20, జోనల్ పరిధిలోని సర్వే నెంబర్ 131, ప్లాట్ నెంబర్ 44,45 గచ్చిబౌలి ప్రాంతంలో ఓ నిర్మాణ దారుడు సెల్లార్, ఐదు అంతస్తులకు డొమాస్టిక్ తో కూడిన అనుమతులు తీసుకొని, కమర్షియల్ భవనంగా మార్చాడు సదరు నిర్మాణ దారుడు, ఈ భవనానికి జి.హెచ్.ఎం.సి. శేరిలింగంపల్లి జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారులు 2024 డిసెంబర్ 4న, ఓ.సి.జారీ చేశారు. నియమ, నిబంధనల ప్రకారం ఏ నిర్మాణ దారుడైనా ప్లాన్ ప్రకారం నిర్మించాలి, డొమోస్టిక్ అనుమతులు తీసుకొని తమ ఇష్టానుసారంగా కమర్షియల్ భవనంగా మార్చాడు, జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలియకుండానే ఇదంతా జరుగుతుందా ..! ఈ భవన నిర్మాణానికి నిబంధనలకు విరుద్ధంగా ఓ.సి.జారీ చేసిన టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు.. అందుకున్న చీకటి ముడుపుల విలువ ఎంత , సూత్ర దారులు ఎవరు పాత్ర దారులు ఎవరు...? ఎవరి వాటా ఎంత... గచ్చిబౌలి, శేరిలింగంపల్లి,

మిగతా 2లో

# జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి గా లంకల దీపక్ రెడ్డి ని ఎంపిక చేస్తూ బీజేపీ ఢిల్లీ అధిష్టానం బుధవారం ప్రకటన విడుదల చేసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు తీవ్ర ఉత్కంఠ భరితంగా సాగుతున్న ప్రచారం లో ఇప్పటివరకు కాంగ్రెస్, బీఆర్ఎస్ తమ అభ్యర్థులను ప్రకటించి ప్రచారం లో దూసుకు పోతున్నారు. అభ్యర్థిని ఎంపిక చెయ్యడం లో బీజేపీ సమయం తీసుకుంది. చివరకు బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ లంకల దీపక్ రెడ్డి ని పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. దీపక్ రెడ్డి గత ఎన్నిక ల్లో బీజేపీ తరుపున పోటీ చేసి ఓటమి చెందారు. జూబ్లీహిల్స్ లో పార్టీ తరుపున ప్రతి కార్యక్రమం నిర్వహిస్తూ కార్యకర్తలను ఉత్తేజ పరుస్తున్న కారణంగా మరొక సారి అవకాశం ఇవ్వాలని బీజేపీ అధిష్టానం కి విన్నవించిన నేపథ్యం లో తీవ్ర ఉత్కంఠ బరితవాతావరణం లో దీపక్ రెడ్డి పేరు ప్రకటించారు. జూబ్లీహిల్స్ లో ఉన్న బీజేపీ గ్రూప్స్ అన్ని ఏకమై పని చేస్తే త్రిముఖ పోటీ నెలకొననుంది.

# ఆర్టీసీ కాలనీ ఫేస్-2 లో పర్యటించిన ఎమ్మెల్యే



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ ఫేస్ టు లో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి బుధవారం పర్యటించారు. అంతకుముందు కాలనీవాసులు కాలనీలో కొత్త డ్రైనేజీ లైన్, రోడ్డు పునర్నిర్మాణం కోసం ఎమ్మెల్యేను కలసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే కాలనీలో పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. కొత్త డ్రైనేజీ లైన్స్ పనులకు, రోడ్డు పునరుద్ధరణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# జూబ్లీహిల్స్‌లో మరోసారి గులాబీ జెండా ఎగరాలి

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి




కొంపల్లి మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగురవేసేలా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై ఎలక్షన్ సందర్భంగా బుధవారం ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జ్ కూకట్పల్లి

మిగతా 2లో

# ఇచ్చిన హామీలను మరచిపోయిన కాంగ్రెస్‌ను నమ్మవద్దు

## • సునితా లక్ష్మారెడ్డి • కారు గుర్తుపై ఓటు వేసి సునితను గెలిపించాలని మహిళలకు విజ్ఞప్తి



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను మరిచిపోయి వారిని మోసం చేస్తున్న కాంగ్రేస్ పార్టీకి తగిన గుణ పాఠం చెప్పాలంటే రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్ధి మాగంటి సునితా గోపీనాథ్‌ను విజయ పథంలో నిలబెట్టాలని మాజీ మంత్రి, ఆ పార్టీ నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మా రెడ్డి మహిళలను విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా డివిజన్ పరిధిలోని ప్రేంనగర్, ఓల్డ్‌సుల్తాన్ నగర్, శాస్త్రీనగర్ బస్తీలలో సునితా రెడ్డి బుదవారం పాదయాత్ర చేస్తు ఇంటింటికి వెళ్లి కాంగ్రేస్ ప్రజలకు ఇస్తానన్న పింఛన్లు, తులం బంగారం తదితర పథకాల ద్వార లబ్ధి చేకూరిందా అన్న వివరాలు తెలుసుకొని బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందజేసిన ఏ సంక్షేమ పథకాలను నేడు తెలంగాణ ప్రభుత్వం అమలు చేయలేకపోతుంది. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ పారీక్టి తగిన గుణ పాఠం చెప్పాలంటే జూబ్లీహిల్స్‌లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్ధి మాగంటి సునితా గోపీనాథ్‌ను అత్యంత మెజార్టీతో గెలిపించాలని సునితా లక్ష్మా రెడ్డి బస్తీ ప్రజలను విజ్ఞప్తి చేస్తు బాకీ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గం నేతలు మన్సూర్, నర్సింహులు, ఎర్రగడ్డ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్ధి కంజర్ల పల్లవి యాదవ్, డివిజన్ అధ్యక్షులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి, నేతలు అజీం, జయంత్, శ్రీరాం, శేఖర్, ప్రభాకర్, దాసి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత తప్పనిసరి : కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. బుధవారం ఆమె, మౌలాలి డివిజన్ పరిధి లోని సాయినాథాపురం మార్కెట్ రోడ్ లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ సాయి నాథా పురం వాసుల వినతి మేరకు తాను సీసీ రోడ్డు వేయిస్తున్నానని చెప్పారు. సాధ్య మైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేసి ప్రజ లకు అందుబాటులోకి తీసు కుని రావాలని ఆమె, కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్య క్రమంలో బీజేపీ మౌ లాలి డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయమే మాఎజండా

## – జాతీయ పార్టీలో చిన్నచిన్న సమస్యలు ఉంటాయి.. పుకార్లను నమ్మవద్దు

### నవీన్ మాదవ్, భవాని శంకర్

రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. మార్కెట్లో పనికట్టుకొని కొందరు చేస్తున్న పుకార్లను నమ్మవద్దు మా మధ్య ఏ మనస్పర్ధలు లేవని కాంగ్రేస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్ధి నవీన్ యాదవ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్ధి బండపల్లి భవాని శంకర్ క్లారిటీ ఇస్తు కాంగ్రేస్ పార్టీ అంటే మా కుటంబం. రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తు గెలుపే మా ఎజండా అని స్పష్టం చేశారు. గత బీఆర్‌ఎస్ పాలనలో రహ్మత్‌నగర్ డివిజన్ కాంగ్రేస్ పార్టీ నేతలు, కార్యకర్తలపై పెట్టిన పోలీస్ కేస్‌ల పై చర్చించడానికి భవాని శంకర్ బుదవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ ఒబేదుల్లా కోత్వాల్, నవీన్ యాదవ్, కార్పోరేషన్ చైర్మెన్ రాం రెడ్డి పాల్గొని ఎవ్వరు అధైర్యపడవద్దు జాతీయ పార్టీ అంటే చిన్నచిన్న సమస్యలు ఉంటాయి వాటిని పార్టీ పరంగా పరిష్కరించడానికి మేమంతా కృషి చేస్తున్నాము. త్వరలో ఈ కేసుల సమస్య కొలిక్కి వస్తుందని హామీ ఇస్తు మన ముందున్న కర్తవ్యం ఎన్నికలను ఎదుర్కోవడం, జూబ్లీహిల్స్‌లో కాంగ్రేస్ పార్టీ గెలుపును ఎవ్వరు ఆపలేరు.



మనమందరం కలిసి అత్యఅధిక మెజార్టీ సాధించడానికి కృషి చేయాలని వారు పార్టీ నేతలు, బూత్ కమిటీ సభ్యులకు సూచించారు.

## బాణసంచా వ్యాపారస్తులకు మియాపూర్ ట్రాఫిక్ పోలీసుల సూచనలు







మియాపూర్,మేజర్ న్యూస్ : దీపావళి పండుగ సందర్భంగా మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు బాణసంచా వ్యాపారస్తులకు పలు ముఖ్య సూచనలు జారీ చేశారు. రోడ్డు పై, ఫుట్‌పాత్‌ల పై లేదా ప్రజా రాకపోకలకు అంతరాయం కలిగించే ప్రదేశాలలో బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేయొద్దని సూచించారు.ట్రాఫిక్‌కి ఎలాంటి అంతరాయం కలగకుండా షాప్స్‌ను ఏర్పాటు చేసుకోవాలని, ముందస్తు అనుమతి (పర్మిషన్) లేకుండా ఏర్పాటు చేసిన షాప్స్‌ను ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తొలగిస్తామని పోలీసులు స్పష్టం చేశారు.అదేవిధంగా పాదచారులకు ఇబ్బంది కలిగించేలా షాప్స్ ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.. ట్రాఫిక్‌కి అంతరాయం కలిగించే షాప్స్‌కి ఎట్టి పరిస్థితుల్లోనూ పోలీసుల అనుమతులు ఇవ్వమని మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.వ్యాపారస్తులు ఈ సూచనలను కచ్చితంగా పాటించి, ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌకర్యం కోసం సహకరించాలని పోలీసులు సూచించారు.

## శేరిలింగంపల్లి జోన్‌లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఓసిలు జారీ చేయబడును





**మొదటి పేజి తరువాయి :** ఈ పరిసర ప్రాంతాల్లో భూములు, భవనల విలువ ఎంతనో మన అందరికీ తెలిసిందే, ప్రస్తుత రోజుల్లో సామాన్యులు నివసించ లేని ప్రాంతం ఇది. ఈలాంటి జోన్ లో, భారీ స్థాయిలో అవినీతి , అక్రమాలకు పాల్పడుతు న్నారో.. నిబంధనల కు విరుద్ధంగా జారీ చేసిన ఓ.సి.ని రద్దు చేయాలని వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. జోనల్ కమిషనర్ ఫిర్యాదు పై స్పందించి , ఓ.సి. రద్దు చేసి విధుల పట్ల తమ నిజాయితీని చాటుకుంటారా..? లేక అవినీతి లో నా పాత్ర కూడా ఉందని మౌనంగా ఉంటారో... మరో కథనంతో మీ ముందుకు....

## జూబ్లీహిల్స్‌లో మరోసారి గులాబీ జెండా ఎగరాలి

**మొదటి పేజి తరువాయి :** నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశం మేరకు ఎర్రగడ్డ డివిజన్ బూత్ నంబర్ 401, 402, 403, 404, 405, 406, 407 ఇన్చార్జులు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఎర్రగడ్డ నేతాజీ నగర్, నటరాజ్ నగర్, సుల్తాన్ నగర్, సౌత్ శంకర్ లాల్ నగర్ లో స్థానిక నాయకులు, మహిళా నాయకురాళ్లతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ చేసిన మోసాలను ఓటర్లకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ స్థానిక సీనియర్ నాయకులు షరీఫ్ బాయ్, జావిద్ ఖాన్, అజీం భాయ్, సల్మాన్ భాయ్, 119 డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ బాయ్, సెక్రెటరీ హరినాథ్, కర్రె జంగయ్య, దినేష్ బాయ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోపాలకృష్ణ సాయి సేవలు మరువలేనివి



రవీంద్ర భారతి , మేజర్ న్యూస్ 15 : సాహిత్య, సంస్కృతిక రంగానికి బబ్బెళ్ళపాటి గోపాలకృష్ణ సాయి సేవలు మరువలేనివని మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ అన్నారు. సంగమం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ సామాజికవేత్త బబ్బెళ్ళపాటి గోపాలకృష్ణ సాయి సామాజిక, సాంస్కృతిక జీవిత వజోత్సవ వేడుకల సందర్భంగా "సంగమం జీవన సాఫల్య పురస్కారం – 2025" ప్రదానోత్సవం కార్యక్రమం రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వసంత కృష్ణప్రసాద్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోపాలకృష్ణ సాయి కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా, రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ సభ్యునిగా విజయవంతంగా పనిచేశారని తెలిపారు. రంగస్థల కళాకారులైన పద్యనాటక, జానపద, కూచిపూడి కళాకారులతో కళా ప్రదర్శనలు, కళామేళాలు నిర్వహించి వారి జీవనోపాధికి కృషి చేశారని కీర్తించారు. సంగమం జీవన సాఫల్య పురస్కారం ప్రధానం చేయడం సంతోషదాయకమన్నారు. అవనిగడ్డ శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ.. బబ్బెళ్ళపాటి గోపాలకృష్ణ సాయి బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. సభాధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారులు డా. కె.వి. రమణాచారి మాట్లాడుతూ. . 1964 బళ్ళారి రాఘవ కళాసమితి స్థాపించి అనేక వీలక్షణమైన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయి నాటక, నాటిక పోటీలు నిర్వహించారని వివరించారు. సాంస్కృతిక, వైజ్ఞానిక జాతీయ కళా ప్రదర్శనలు నిర్వహించారన్నారు . సంఘ సంస్కర్తల, జాతి వైతాళికుల జీవిత చరిత్రలు రూపకములుగా వ్రాసి గ్రామ గ్రామాన ప్రదర్శనలు ఇప్పించారని తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంట్ మాజీ సభ్యుడు తులసిరెడ్డి, ఏపి. నాటక అకాడమీ ఛైర్మెన్ గుమ్మడి గోపాలకృష్ణ, ప్రఖ్యాత నటి, నర్తకి మంజు భార్గవి, సంగమం వ్యవస్థాపకులు సంజయ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో స్ట్రైట్ బ్యాట్ ప్రో ఆవిష్కరణ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతీయ స్పోర్ట్స్ టెక్నాలజీ రంగంలో మరో నూతన ఆవిష్కరణ చోటుచేసుకుంది. దేశీయ కంపెనీ స్ట్రైట్ బ్యాట్ హైదరాబాద్‌లో తమ తాజా ఉత్పత్తి స్ట్రైట్ బ్యాట్ ప్రోను ఆవిష్కరించింది. ఇది ప్రపంచంలోనే తొలి నెక్స్ట్‌జెన్ స్మార్ట్ ఏఐ ఆధారిత బ్యాటింగ్ విశ్లేషణ పరికరంగా గుర్తింపు పొందింది. ఈ స్మార్ట్ స్టిక్కర్ బ్యాట్ ఆకారం లేదా బరువును మార్చకుండా బ్యాట్ వేగం, స్వింగ్ కోణం, బంతి ప్రభావ స్థానం వంటి వివరాలను రియల్ టైమ్‌లో చూపుతుంది. ఆటగాడు ఆడే ప్రతి షాట్‌కు సంబంధించిన గణాంకాలను సులభంగా విశ్లేషించుకునే వీలు కల్పిస్తుంది. స్ట్రైట్ బ్యాట్ రూపొందించిన ఈ అత్యాధునిక పరికరం సంస్థ స్వంత జెన్-ఏఐ టెక్నాలజీ ఆధారంగా పనిచేస్తుంది. క్రికెట్ సాధనలో శాస్త్రీయ దృక్కోణాన్ని తీసుకురావడమే దీని ప్రధాన లక్ష్యం. ఇప్పటికే మాజీ భారత క్రికెటర్ కిరణ్ మోర్, ఆస్ట్రేలియా లెజెండ్ గ్రెగ్ చాపెల్ వంటి ప్రముఖులు ఈ టెక్నాలజీని ప్రశంసించారు. ఈ సందర్భంగా సంస్థ సహ వ్యవస్థాపకుడు మధుసూదన్ మాట్లాడుతూ, “ప్రతి ఆటగాడికీ ప్రపంచస్థాయి విశ్లేషణ సౌకర్యం అందించడం మా లక్ష్యం. స్ట్రైట్ బ్యాట్ ప్రో ద్వారా అది సాధ్యమవుతోంది,” అని తెలిపారు. ప్రస్తుతం యుకె, యుఎస్ఎ, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా సహా పది దేశాలలో వ్యాపారాన్ని విస్తరించిన స్ట్రైట్ బ్యాట్, ఇప్పటివరకు 20,000 యూనిట్లను విక్రయించింది. హైదరాబాద్‌లోని పలు అకాడమీలు, స్కూళ్లు, ట్రైనింగ్ సెంటర్లు ఈ టెక్నాలజీని స్వీకరిస్తుండగా, యువ ఆటగాళ్లకు తమ బ్యాటింగ్ నైపుణ్యాలను మెరుగుపరుచుకునే కొత్త అవకాశాలు తెరుస్తోంది.

# రొమ్ము క్యాన్సర్ ఇకపై నిశ్శబ్ద మహమ్మారి కాదు. ఇది కొత్త డయాబెటిస్

▶▶ రొమ్ము క్యాన్సర్ తో పెరుగుతున్న మరణాలు ▶▶ డాక్టర్ రమ్య సి. వలివేరు, కన్సల్టెంట్ బ్రెస్ట్ ఆంకాలజిస్ట్ ▶▶ ఎండోక్రైన్ సర్జన్, రోబోటిక్ సర్జన్ కిమ్స్ హాస్పిటల్స్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అక్టోబర్ నెలను ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ రొమ్ము క్యాన్సర్ అవగాహన నెలగా గుర్తిస్తారు. ఈ నెలలో రొమ్ము క్యాన్సర్ ముందుగానే గుర్తించడం ఎంత ముఖ్యమో ప్రజలకు తెలియజేయడం. ఈ మహమ్మారి నుంచి బయటపడ్డ వారిని గౌరవించడం, ఆశ ధైర్యం అనే సందేశాన్ని ఇవ్వడం జరుగుతుంది. అవగాహన కల్పించడం అనేది ఒక సమస్యపై సమాజం, ఆర్థిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థల్లో మార్పు తీసుకురావడా నికి, ఆ సమస్య తరఫున గళమెత్తడం లేదా ప్రోత్సహించడం అనే ముఖ్యం. రొమ్ము క్యాన్సర్ విషయంలో అవగాహన అంటే మహిళల్లో ఎక్కువగా కనిపించే ఈ వ్యాధిని ఎదుర్కొనేందుకు సమాజాన్నీ, చట్టాలను తయారు చేసే వారిని చైతన్యపరచి చర్యలు తీసుకునేలా చేయడం. భారతదేశంలో రొమ్ము క్యాన్సర్ గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం అత్యవసరమైనది. ప్రతి సంవత్సరం సుమారు 2 విదాలుగా మహిళల్లో ఈ వ్యాధి గుర్తించబడుతుంది, 1 లక్షకు పైగా మహిళలు దీని కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. మన దేశంలో 1.38 మిలిమన్ల మంది ఈ రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతున్నారు. ప్రతి 24 మందిలో ఒకరికి ఈ క్యాన్సర్ వస్తుంది. మహిళలు ఎక్కువగా ఈ వ్యాధితో మరణిస్తున్నారు. దీనికి గల కారణాలు స్పష్టంగా ఉన్నాయి. అవగాహన లేకపోవడం, దేశవ్యాప్తంగా ఒక బలమైన స్క్రీనింగ్ కార్యక్రమం లేకపోవడం, క్యాన్సర్ చికిత్సకు సమాన అవకాశాలు లేని పరిస్థితి. ప్రత్యేకంగా గ్రామీణ భారతదేశంలో, రొమ్ము క్యాన్సర్ ఇంకా “రహస్య సమస్య”గా మిగిలి ఉంది. అవమానం నిశ్శబ్దం వెనుక దాగబడినది. అవగాహన అనేది చాలా ముఖ్యం. ముందుగా గుర్తించి చికిత్స చేయడం వలన ప్రాణాలనున కాపాడవచ్చు.

లక్షణాలు : రొమ్ము లోపల ఒక గట్టి ముద్ద లేదా గడ్డ ఏర్పడటం రొమ్ము ఆకారం, పరిమాణం లేదా రూపంలో మార్పు రొమ్ము చర్మంపై డింప్లింగ్ లేదా పిట్టింగ్ (నారింజ తొక్క లాగా కనిపించడం) చనుమొన లోపలికి వెళ్లడం లేదా చనుమొన రూపాన్ని మార్చడం చనుమొన నుండి ద్రవం కారడం రొమ్ము లేదా చంకలో నొప్పి తగ్గకపోవడం ముందస్తు గుర్తింపు మరియు నిర్ధారణ: ప్రతి సంవత్సరం ఒకసారి మామోగ్రాఫీ, ప్రతి ఆరు మాసాలకు ఒకసారి బ్రెస్ట్ స్పెషాలిస్ట్ చేత క్లినికల్ పరీక్షలు , నెలకు ఒకసారి రొమ్ము స్వీయ పరీక్ష చేసుకోవం చాలా ముఖ్యం. క్రమం తప్పకుండా స్క్రీనింగ్: రొమ్ము క్యాన్సర్ లక్షణాలు లేనప్పుడు కూడా స్క్రీనింగ్ చేయించుకోవడం చాలా ముఖ్యం, ఎందుకంటే ఇది చాలామందికి ముందే బయటపడుతుంది. మామోగ్రామ్: ఇది రొమ్ముల యొక్క ఎక్స్-రే చిత్రం, దీనితో కణితులను గుర్తించవచ్చు. శస్త్రచికిత్స: ప్రారంభ దశలలో, రొమ్ము కణితిని తొలగించడానికి శస్త్రచికిత్స చేస్తారు. రేడియేషన్ థెరపీ: ఇది క్యాన్సర్ కణాలను నాశనం చేయడానికి అధిక-శక్తి కిరణాలను ఉపయోగిస్తుంది. సిస్టమిక్ థెరపీ: కీమోథెరపీ, ఇమ్యూనోథెరపీ, హార్మోన్ థెరపీ, టా శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించిన క్యాన్సర్ కణాలను నాశనం చేయడానికి మందులను ఉపయోగిస్తారు. రొమ్ము క్యాన్సర్ మహిళల్లో మాత్రమే కాకుండా, పురుషులకు కూడా వచ్చే అవకాశం ఉంది. అవగాహన పరిశోధన పెరగడం వలన మనుగడ రేట్లు పెరుగుతున్నాయి మరణాల సంఖ్య తగ్గుతోంది

# కళాకారులకు ఆహ్వానం

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 15 : కార్తిక మాసం సందర్భంగా ప్రజాపతి కల్చరల్ ఈవెంట్ ఆధ్వర్యంలో కళా రాధన్ పేరిట నృత్య, గాత్ర, వాద్య సమ్మేళనం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రజాపతి కల్చరల్ ఈవెంట్ చైర్మన్ ఫణింద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 26న బ్రహ్మరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం, బీరంగూడ గుట్ట, ఆర్ సి పురం, నవంబర్ 2న శ్రీశివగంగా రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం, మహేశ్వరం, నవంబర్ 5న రామలింగేశ్వర స్వామి దేవాలయం మేడ్చల్, సికింద్రాబాద్, నవంబర్ 16న కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్ధమాన కళాకారులను ప్రోత్సహించడమే తమ సంస్థ లక్ష్యమన్నారు. కూచిపూడి, భరతనాట్యం, కథక్, ఒడిసి, పేరిణి నాట్యాంశాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల కళాకారులు ఈనెల 20వ తేదీ వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. కళాకారులకు సర్టిఫికెట్స్, మెడల్స్ తో సత్కరించనున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు సెల్: 79014 00222ను సంప్రదించాలని కోరారునృత్య నివేదన కార్యక్రమంలో కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# భారతీ ఎయిర్‌టెల్, ఐబిఎంల వ్యూహాత్మక భాగస్వామ్యం

### ఎయిర్‌టెల్ క్లౌడ్‌ను పెంపొందించడానికి నిర్ణయం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతదేశంలోని ప్రముఖ టెలికమ్యూనికేషన్స్ సేవల ప్రదాతలలో ఒకటైన భారతీ ఎయిర్‌టెల్, తాము ఇటీవల ప్రారంభించిన ‘ఎయిర్‌టెల్ క్లౌడ్’ ను మరింత పెంపొందించడానికి ఐబిఎం తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. టెల్కో-గ్రేడ్ విశ్వసనీయత, అధిక భద్రత, ఎయిర్‌టెల్ క్లౌడ్ యొక్క డేటా రెసిడెన్సీ (డేటా నివాసం) సామర్థ్యాలను, క్లౌడ్ సొల్యూషన్స్‌లో ఐబిఎం యొక్క నాయకత్వంతో మరియు ఏఐ ఇన్ఫరెన్సింగ్ కోసం రూపొందించిన అధునాతన మౌలిక సదుపాయాలు మరియు సాఫ్ట్‌వేర్ టెక్నాలజీలతో ఈ భాగస్వామ్యం అనుసంధానం చేయనుంది. ముఖ్య లక్ష్యాలు మరియు ప్రయోజనాలు: ఏఐ వర్క్‌లోడ్‌ల విస్తరణ: ఈ భాగస్వామ్యం ద్వారా, ఎయిర్‌టెల్, ఐబిఎం కలిసి, నియంత్రిత పరిశ్రమలలోని సంస్థలు ఏఐ వర్క్‌లోడ్‌లను మరింత సమర్థవంతంగా మరియు మెరుగ్గా స్కేల్ చేయడానికి (పెంచడానికి) సహాయపడాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. గోపాల్ విట్టల్, వైస్ చైర్మన్ %ు% మేనేజింగ్ డైరెక్టర్, భారతీ ఎయిర్‌టెల్: ఎయిర్‌టెల్ క్లౌడ్ అత్యంత సురక్షితంగా, నిబంధనలకు అనుగుణంగా ఉండేలా రూపొందించబడింది, ఇది చురుకైన మరియు స్థితి స్థాపకత కలిగిన క్లౌడ్ ప్లాట్ ఫారమ్‌గా పరిశ్రమకు కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుంది. ఈరోజు, ఐబిఎం భాగ స్వామ్యంతో, మేము ఐబిఎం పవర్ సిస్టమ్స్ నుండి మైగ్రేషన్ అవసరం ఉన్న అనేక పరిశ్రమల ప్రత్యేక అవసరాలను తీర్చడానికి మరియు ఏఐ సంసిద్ధతను అందించడానికి మా క్లౌడ్ ప్లాట్ ఫారమ్‌కు గణనీయమైన సామర్థ్యాలను జోడిస్తున్నాము. ఈ భాగస్వామ్యం ద్వారా, భారతదేశంలో మా లభ్యత జోన్‌ల పరిధిని నాలుగు నుండి పదికి విస్తరిస్తున్నాము. వీటిని మేము మా స్వంత తదుపరి తరం సుస్థిర డేటా సెంటర్లలో నిర్వహిస్తాము. రాబ్ థామస్, ఎస్వీపీ, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్, ఐబిఎం :నేటి సంస్థలు ఆధునీకరణను, పెరుగుతున్న నియంత్రిత సాంకేతికత మరియు ఏఐ అవసరాలతో సమతుల్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది. భారతీ ఎయిర్‌టెల్‌తో మా భాగస్వామ్యం ద్వారా, భారతదేశంలోని వినియోగదారులు తమ వ్యూహాత్మక వ్యాపార ప్రాధాన్యతలను పరిష్కరించే వర్క్‌లోడ్‌ల కోసం రూపొందించిన ఐబిఎం యొక్క వినూత్న క్లౌడ్ సేవలను ఉపయోగించుకోగలరు. ఏఐ యుగంలో నిజమైన పరివర్తనను నడపడానికి మేము కలిసి వినియోగదారులకు సహాయం చేస్తాము.”



## హెరిటేజ్ ఫుడ్స్‌కు 9 శాతం ఆదాయ వృద్ధి

### 11,000 మిలియన్ మార్క్ రెండోసారి దాటింది

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ 2025, 26 రెండవ త్రైమాసికంలో 9 శాతం ఆదాయ వృద్ధి, 5 శాతం లాభ వృద్ధిని సాధించి వరుసగా రెండోసారి 11,000 మిలియన్ మార్క్ దాటింది. వాతావరణ ప్రతికూలతలు, పాలు సేకరణ ఖర్చులు పెరిగినా సంస్థ చురుకైన వ్యూహాలతో నిలకడగా ముందుకు సాగింది.

విలువ ఆధారిత ఉత్పత్తుల విభాగంలో 15 శాతం వృద్ధి నమోదై, పెరుగు, పానీయాలు, పనీర్, ఐస్‌క్రీమ్‌లలో రెండంకెల వృద్ధి సాధించింది. తక్కువ లాభాల బి2బి విక్రయాలు తగ్గించి, వినియోగదారుల విభాగంపై దృష్టి సారించడం వల్ల లాభదాయకత పెరిగింది.

సంస్థ మొత్తం ఆదాయం 11,125 మిలియన్, నికర లాభం 510 మిలియన్‌గా నమోదైంది. విలువ ఆధారిత ఉత్పత్తుల ఆదాయం 4,132 మిలియన్‌కు పెరిగి మొత్తం ఆదాయంలో 38 శాతం వాటా సాధించింది. అనుబంధ సంస్థ హెరిటేజ్ న్యూట్రివెట్ లిమిటెడ్ 34 శాతం ఆదాయ వృద్ధి, 80 శాతం లాభ వృద్ధి సాధించింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మణి నారా మాట్లాడుతూ, పండుగ డిమాండ్, జీఎస్టీ సడలింపులు, పాలు లభ్యత పెరగడం వల్ల రాబోయే నెలల్లో మరింత వృద్ధి సాధించగలమని తెలిపారు.

## సామాజిక కార్యకర్త చేపూరి శంకర్‌కు ఘన సత్కారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ బ్రాంచ్ కార్యాలయంలో మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చేపూరి శంకర్‌కు ఘన సత్కారం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జనరల్ సెక్రటరీ సి. ఈ. ఓ శ్రీ రాములు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా నిరంతరం రక్త దాన శిబిరాలను నిర్వహిస్తు ప్రజలకు అందుబాటులో ఉంచడం సమాజానికి ఆదర్శనీయం అన్నారు. శంకర్ చేసిన సేవా భావం అందరికి ప్రేరణగా నిలుస్తోందని అభినందించారు. చేపూరి శంకర్ మాట్లాడుతూ రక్తదానం అంటే ప్రాణదానం అని ప్రతి యువకుడు ఈ సేవలో భాగం కావాలన్నారు. సమాజానికి తన వంతు సహాయ సహకారం అందించడానికి నిరంతరం సిద్దంగా ఉంటాన ని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యానగర్ బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ పిచ్చిరెడ్డి, రెడ్ క్రాస్ ప్రతినిధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM XXV ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT AT RAJENDRANAGAR**

O.S.No.547 of 2025

Between:

Sm.Suvydehi Pemmaraju & Ors ...Plaintiffs

AND

The Branch Manager & Ors ...Defendants

To

All Concerned

Please take notice that the Plaintiffsherein has filed a suit for declaration of legal heirs of Late. Sri. Sreenivasa Rao Pemmaraju against Defendants praying to be declared as legal heirs of Late. Sri. Sreenivasa Rao Pemmaraju and the same is posted for your appearance. You are hereby directed to appear in person or through your counsel on 10.11.2025 at 10.30 A.M before the Hon'ble II Addl. Junior Civil Judge Cum XXV Addl. Judicial Magistrate of First Class, Ranga Reddy District at Rajendranagar failing which the case will be decided in your absence.

By the order of the Court

**B.Bharath Reddy**

Advocate

G3, Pavani Avenue,

Gulmohar Avenue Road

Somajiguda, Hyderabad-82

**IN THE COURT OF THE HONBLE I ADDL. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT : L.B.NAGAR**

O.S.No. 760 of 2025

Between:

Adulla Pavani & others ..Plaintiffs

And

The Tahsildar, Balapur Mandal, Ranga Reddy District & others ..Defendants

To

All concerned

Take notice that the plaintiffs herein have filed the above suit for declaration to declare the Plaintiffs as the legal heirs of the deceased Adulla Bhasker Reddy who died on 26-08-2025. The above suit is posted on 06-11-2025. If any person or persons having any objection/ interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT / /

M/s. **SS LAW CHAMBERS**

**B. S. CHAKRAVARTHY.**

**Advocate,**

Flat No.207, CSR Estates.

Plot No.42, HUDA Colony,

Saroornagar, R.R.District

Cell: 9908531503

Counsel for the Plaintiffs

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

## తెలంగాణ రాష్ట ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్



బోరబండ, మేజర్ న్యూస్ :జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్, ఏ ఐ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బూత్ కమిటీ సమావేశం లో ఏఐసిసి కార్యదర్శి ,తెలంగాణ రాష్ట ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథిగా పాల్గున్నారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్‌పై విశ్వాసం ఉంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించి, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏఐసిసి సెక్రటరీ విశ్వనాథన్ ,మంత్రులు పొన్నం ప్రభాకర్, మంత్రి వివేక్ వెంకట స్వామి, రాజ్యసభ ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, కూడా (వరంగల్)చైర్మన్ ఇనగాల వెంకట్ రాం రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ అహ్మద్, టిజిటిఎస్ చైర్మన్ మన్నె సతీష్ కుమార్, స్టేట్ ఎస్ టీ సెల్ కోఆర్డినేటర్ రమేష్ నాయక్, సీనియర్ లీడర్ దూడల రవి గౌడ్, డివిజన్ నాయకులు సలాం, మొహిసిన్, కృష్ణకుమార్, నయీం, ఇమ్రాన్, సిద్దిక్, గౌస్, రషీద్, శశి, షఫీ గణేష్ యాదవ్, ఆకాష్ యాదగిరి యాదవ్, మహిళా కాంగ్రెస్ యాకమ్మ, యూసుఫ్ బీ, కుమారి, రాజమణి తదితరులు పాల్గొనటం జరిగింది .

# ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా... పారిశుద్ధ్య మహిళలకు చీరలు పంపిణీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జన్మదినం పురస్కరించుకొని కొండాపూర్ డివిజన్ లోని మార్తాండ్ నగర్ స్థానిక నాయకులు పీ శ్రీనివాస్ చౌదరి, రజనీకాంత్, కట్ల, శ్రీనివాస్, బాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, చాంద్ పాషా లతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పారిశుద్ధ్య కార్మిక మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గాంధీ ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజలకు సేవలు చేస్తూ ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్, శారద, లక్ష్మి, మధు, సంపత్, సుశీల, గౌతమ్ యాదవ్, సాయి, భరత్ పటేల్, సాయి కుమార్ చారి, సుబ్బారెడ్డి కాలనీవాసులు, కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# 18న జరిగే 'బంద్ ఫర్ జస్టిస్' రాష్ట బంద్ కు వీజేఏస్ సంపూర్ణ మద్దతు

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలి

### వీజేఏస్ రాష్ట అధ్యక్షుడు. మాసంపల్లి అరుణ్ కుమార్




హైదరాబాద్, మేజర్ న్యూస్: బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ'- (బిసి జెఎసి) 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు వీజేఏస్ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, బంద్ లో ప్రత్యక్షంగా రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొంటామని విద్యార్థి జన సమితి (వీజేఏస్) రాష్ట్ర అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద ఇటీవల హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే 9 షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరమితిలోగా ఆమోదం లభించకపోతే, నోటిపై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే ఈ రోజు ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీని భూస్థాపితం చేయాలని అన్నారు.

# బిసి జెఎసి బంద్‌ను విజయవంతం చేద్దాం

### 42 శాతం రిజర్వేషన్‌లను సాధించుకుందాం

### బిసి మేధావులు, కుల సంఘాల మేదోమధనం లో కౌలె జగన్నాథం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆర్ధిక, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకబడ్డ బిసిల అభ్యున్నతి కోసం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఎంతో అవసరమని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం అన్నారు. 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బిసి జెఎసి ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18వ తేదీన జరుపతలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని ఆయన కోరారు. బుధవారం కాచిగూడలోని అభినందన్ హోటల్‌లో జరిగిన మేధావులు, రచయితలు, కుల సంఘాల ప్రతినిధుల సమావేశంలో జగన్నాదం పాల్గొని బంద్‌లో రాష్ట్రంలోని విశ్వకర్మలంతా పాల్గొని బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర మహిళా గౌరవాధ్యక్షురాలు పట్నాల సావిత్రి, సలహాదారులు కనపర్తి లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులు పరశీలించిన కాంగ్రెస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసీకాలనీలో నూతనంగా చేపట్టిన డ్రైనేజీ పనులను బుధవారం కాంగ్రెస్ పార్టీ మౌలాలి 138 డివిజన్ అధ్య క్షుడు పోతుల వినోద్ యాదవ్ పరిశీలించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహా కారంతో సుమారు 25 లక్షల నిధులు మంజూరు కావడంతో నేడు ఆర్టీసీ కాలనీలో డ్రైనేజీ పనులు ప్రారంభమై నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ మధురిమ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు ఫారుక్, అజయ్, ఇర్ఫాన్, మల్లేష్, సిద్ధిఖీ , రెహమాన్, నర్సింగ్, రాజు నాయక్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

### ఫలక్ నూమా ట్రాఫిక్ ఇన్ స్పెకర్టర్ ఎన్. సైదయ్య ఆధ్వర్యంలో,,,

### సెల్ ఫోన్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్



చార్మినార్, మేజర్ న్యూస్: ట్రాఫిక్ డిసిపి ఆర్. వెంకటేశ్వర్లు సూచనల మేరకు సెల్‌ఫోన్ డ్రైవింగ్ పై ఫలక్ నూమా ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎన్. సైదయ్య ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ఏ మాత్రం సురక్షితం కాదని ఈ సందర్భంగా ఎన్. సైదయ్య పేర్కొన్నారు. సురక్షిత ప్రయాణానికి సెల్ ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరమని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని వాహనదారులు గమనంలోకి తీసుకోవాలని ఆయన సూచించారు.

# బీఆర్‌ఎస్‌లోకి కాంగ్రెస్ నేత అలీ మస్కతి



చార్మినార్, మేజర్ న్యూస్: పాతబస్తీలో అధికార కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. తాజాగా హైదరాబాద్ పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత అలీ మస్కతీ, పవన్ కుమార్ ఆగర్వాల్ బీఆర్‌ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా అలీ మస్కతీ, పవన్ కుమార్ ఆగర్వాల్ లను హైదరాబాద్ పార్లమెంటు బీఆర్‌ఎస్ కాంటెస్టెడ్ ఎంపీ పుస్తే శ్రీకాంత్ సన్మానించారు. పాతబస్తీలో బీఆర్‌ఎస్ పురోగతికి పాటుపడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# గీతంలో ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ లోని అప్లైడ్ సైకాలజీ విభాగం ఈనెల 10-16వ తేదీ వరకు ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఇది ప్రపంచ మానసిక ఆరోగ్య విద్య,అవగాహన,సామాజిక వివక్షకు వ్యతిరేకం గా బలమైన వాదనను ప్రోత్సహించాలని లక్ష్యించారు. 'మానసిక ఆరోగ్యం లేకుండా సంతోషంగా ఉండలేరు' అనే నినాదంతో, ముఖ్యంగా సంక్షోభాల సమయంలో వ్యక్తుల మానసిక శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడం చాలా ముఖ్యమని, అది ప్రాణాలను కాపాడడమే గాక మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తుందని, వ్యక్తులు, సమాజాలను బలపరుస్తుందని విశ్వసిస్తున్నారు. వారం రోజుల కార్యక్రమాలలో భాగంగా, మనస్తత్వ శాస్త్ర విద్యార్థులు ఒత్తిడి, ఆదర్శ లేదా నిజమైన స్వీయ ఆందోళనను అర్థం చేసుకోవడంపై ఆర్ట్ థెరపీ కార్యశాలబీ కెరీర్, ఆరోగ్యం, శ్రేయస్సు, తెలివితేటలు, వ్యక్తిత్వం, సంబంధాలపై మానసిక స్థితిని పరీక్షించే మైండ్ క్వెస్ట్‌బీ వివక్ష, సంస్కృతి, మనస్సును విప్పడంపై ఆతిథ్య ఉపన్యాసం, ఓ సరదా స్కిట్, ఓపెన్ మైక్ వంటి పలు ముఖాముఖి, సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వీటితోపాటు రిజల్యూషన్, కృతజ్ఞతా చెట్టు, భావోద్వేగాల బూత్, బయో-మోడల్ ప్రెజెంటేషన్, లెటర్స్ టు యువర్ ఫ్యూచర్ సెల్ఫ్ వంటివి కూడా నిర్వహించారు. ఇవన్నీ ఆత్మపరిశీలన, సానుభూతిని పెంపొందించేలా రూపొందించారు. అధ్యాపకులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేసి ప్రేరేపించడమే గాక, రోజువారీ జీవితంలో స్వీయ సంరక్షణ, భావోద్వేగ సమతుల్యత, మానసిక శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.మానసిక సమస్యలపై ప్రజా అవగాహన అవశ్యం: డాక్టర్ దల్జీత్ కౌర్ : మానసిక ఆరోగ్యం గురించి చర్చించడంలో దాపరికం లేకుండా వ్యవహరించడం, సహాయం కోరడానికి సంకోచించకూడదనే ప్రజా అవగాహన ప్రయత్నాలు ముడిపడి ఉన్నాయని కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్, డాన్ హెల్తీ మైండ్స్ వ్యవస్థాపకురాలు డాక్టర్ దల్జీత్ కౌర్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవంలో భాగంగా, బుధవారం ఆమె గీతంలో 'వివక్ష, సంస్కృతి, మనస్సు విప్పడం'పై ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఇంగ్లాండ్ యొక్క టైమ్ టు చేంజ్ ప్రచారం గురించి చెబుతూ, మానసిక అనారోగ్యాన్ని బలహీనతగా భావించే సామాజిక పక్షపాతాలను ఎదుర్కోవడానికి స్వీయ కథలు, భాషా సంస్కరణల ప్రాముఖ్యతను ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. సంస్కృతిని మానసిక శ్రేయస్సు కోసం వనరుగా చూడవలసిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. అభిజ్ఞా చికిత్స అంతర్గత వివక్ష చూపకుండా ప్రతికూల అవగాహనలను సమర్థవంతంగా తగ్గించగలదని, మానసిక వ్యాధి బారిన పడిన యువతకు మద్దతు ఇవ్వడానికి వివక్ష చూపని విధానాన్ని అందిస్తుందని డాక్టర్ కౌర్ తేల్చి చెప్పారు.

## ముఖ్యమంత్రి అంధులను పిలిచి మాట్లాడాలి : వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిసబుల్డ్ నేతల విజ్ఞప్తి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అందుల సమస్యలను చెప్పుకునేందుకు ముఖ్యమంత్రి అనుమతి కల్పించాలని, అధికారుల తీరుతో ముఖ్యమంత్రిని కలవలేక పలు సమస్యలతో ఆందోళన చెందుతున్నామని వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ది బ్లైండ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి పోనుగంటి చుక్క రావు, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజయ్య గౌడ్ తో కలిసి హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో మాట్లాడారు. అందుల సమస్యలు వినేందుకు ప్రత్యేక కమిషనర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. అందుల హాస్టల్స్ ప్రైవేటైజేషన్ ను మానుకోవాలని, ఎన్జీవోలను ప్రోత్సహించవద్దని అన్నారు. జిల్లాకు ఒక బ్లైండ్ హాస్టల్ ,పాఠశాల ఏర్పాటు చేయాలని చెప్పారు. ఉద్యోగుల రిటైర్డ్ బెనిఫిట్స్ వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. తమ బస్పాసులతో అన్ని బస్సులకు ప్రయాణ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రులను కలిసేందుకు వెళితే తమను చిన్నచూపు చూసి అవమానించేలా మాట్లాడుతున్నారని ఆవేదన చెందారు. కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను




కలిసి అవకాశం కల్పిస్తే తమ సమస్యలను వివరిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిజబుల్డ్ నేతలు నాగరాజు, అజిత్ కుమార్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటి పైప్ లైన్ పనుల కారణంగా ఆర్టీసీ బస్సులు మళ్ళింపు

- వినాయక నగర్ - ఓల్డ్ సఫిల్ గూడ మెయిన్ రోడ్డు మూసివేత
- ఆనంద్ బాగ్ ,ఆర్టీసీ కాలనీ, భరత్ నగర్‌ల మీదుగా 16సీ, 16సీ/5 కె బస్సుల మళ్లింపు
- దారి మళ్ళింపు పనులను పరిశీలించిన ట్రాఫిక్ అధికారులు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అభివృద్ధి పనుల ప్రారంభం కారణంగా వినాయక నగర్ - ఓల్డ్ సఫిల్ గూడ మెయిన్ రోడ్డు మూసి వేశారు. ఇప్పటికే ఈ మార్గంలో నడుస్తున్న 16సీ, 16సీ/5 కె ఆర్టీసీ బస్సులను దారి మళ్లించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పరంగా ఎదురయ్యే సమస్యలను బుధవారం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ రావు, సీఐ నర్సయ్యలు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడు తూ మల్కాజిగిరి సర్కిల్ వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయనగర్ రేణుక ఎల్లమ్మ ఆలయం నుంచి దీన్ దయాళ్ నగర్ కమ్యూనిటి హాల్ ముందు నుంచి సంతోషి మా నగర్ దేవాలయం వరకు సుమారు 500 మీటర్ల మేర వరద నీటి పైప్ లైన్ పనులను జీహెచ్ ఎంసీ ఆధ్వర్యంలో చేపడుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా వినాయక్ నగర్ నుంచి ఓల్డ్ సఫిల్ గూడ వరకు ప్రస్తుతం నడుస్తున్న 16సీ, 16సీ/5కె బస్సులను ఆనంద్ బాగ్ చౌరస్తా నుంచి ఆర్టీసీ కాలనీ మీదుగా భరత్ నగర్, ఓల్డ్ సఫిల్ గూడ మీదుగా ఇసీఐఎల్ వరకు దారి మళ్ళించా మన్నారు. ఈ బస్సు రూట్ ను 25 రోజుల పాటు మళ్లీస్తున్నట్లు వారు తెలిపారు.ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించి తమకు




సహక రించాలని ట్రాఫిక్ పోలీసులు, ఇంజనీరింగ్ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, ఈస్ట్ దీన్ దయా ళ్ నగర్ సెక్రటరీ నర్సింహా గౌడ్, గుత్తేదారు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసగించారు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత గెలుపుకోసం కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కూకట్ పల్లి నియోజకవర్గం ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. బుధవారం శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్వర్గీయ మాగంటి గోపీనాథ్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, పేదలకు బడుగు బలహీనవర్గాలకు అండగా నిలిచారని తెలిపారు. ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ గెలిస్తేనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. మోసపూరిత హామీలతో ప్రజలను మోసగించారని, కాంగ్రెస్ ఓటమితోనే వారికి కనువిప్పు కలుగుతుందని చెప్పారు. ఉప ఎన్నికలో ప్రచారం ముమ్మరంగా చేయాలని సూచించారు.

# సినీ నటి అన్నపూర్ణకు అభినందన!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలుగు సినిమాలలో గతం లో కన్నాంబ, ఋష్యేంద్రమణి, తరువాతి కాలంలో అంజలీ దేవి వెండి తెర అమ్మ లు కాగా నేడు అమ్మ,వదిన పాత్రలలో అన్వపూర్ణ రాణిస్తున్నారు అని అన్నమాచార్య భావ వాహిని స్థాపకులు పద్మశ్రీ శోభా రాజు అన్నారు అభినందన సాంస్కృతిక సంస్థ నిర్వాహణలో విఖ్యాత నటుడు అక్కినేని నాగేశ్వరరావు జయంతి వేడుకలు సందర్భం గా అక్కినేని అభినందన పురస్కారం నటి అన్నపూర్ణ కి ప్రదానోత్సవ సభ జరిగింది ముఖ్య అతిథిగా శోభా రాజు పాల్గొని పురస్కారం బహుకరించి మాట్లాడారు జీవితం సంపూర్ణంగా అర్థం చేసుకున్న సంపూర్ణ మానవుడు అక్కినేని అన్నారు అక్కినేని ప్రతి సినిమా ఒక పాఠం అన్నారు అధ్యక్షత వహించిన ప్రముఖ సంపాదకుడు విజయ బాబు మాట్లాడుతూ అక్కినేని నాలిక ను జయించారనీ అందుకే ఆయన సంపూర్ణ జీవితం గడిపారు అని చెప్పారు కాన్సర్ వచ్చింది అని ధైర్యం గా తన మరణం కు నెల రోజుల ముందు చెప్పినఅసలైన హీరో అక్కినేని అన్నారు అన్నపూర్ణ విలక్షణ నటి సహజత్వం నటన చూపే అన్నపూర్ణ ఉత్తమ వ్యక్తితం అని అభినందించారు వేదిక పై సినీ జర్నలిస్ట్ సంజయ్ కిషోర్ రచయిత్రి కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్న సభకు సంస్థ కార్యదర్శి భవాని స్వాగతం పలికారు అన్నపూర్ణ స్పందన ప్రసంగం లో అక్కినేని అంటే దేవదాసు, కాలి దాసు, మాత్రమే కాదు లవర్ బాయ్ కూడా ఆయన అవార్డ్ అందుకోవడం సంతోషం అన్నారు రాధికా శ్రీనివాస్ బృందం కూచిపూడి నృత్యం , శశి వదన,లక్ష్మణ్ రావు సినీ గీతాలు ఆకట్టుకున్నాయి.

## మధు యాష్కి గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బృందావన్ మెడోస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః నూతనంగా ఏర్పాటయిన బృందావన్ మెడోస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మధు యాష్కి గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. కొత్త కాలనీ ఏర్పడిన సందర్భంగా కాలనీ నూతన అధ్యక్షుడు పొనుగుపాటి శశికాంత్, జనరల్ సెక్రటరీ వేణు, ట్రెజరర్ రవితేజలు యాష్కిని కలిశారు. ఈ సందర్భంగా మధు యాష్కి కాలనీ నూతన అధ్యక్షుడు శశికాంత్‌ను శాలువాతో సత్కరించి కాలనీ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందజేస్థానని హామీ ఇచ్చారు.

# నవీన్‌యాదవ్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

● కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి ● తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్





బోరబండ, మేజర్‌న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా పని చేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. మంగళవారం మోతీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, తెలంగాణ విజయ డైరీ డెవలప్‌మెంట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి, ఎస్‌టి సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ రమేష్ నాయక్, రవిగౌడ్, నరేష్ కురుమ స్థానిక కాలనీ ప్రజలతో అల్పాహారం, టీ తీసుకుంటూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓబీసీ రిజర్వేషన్లపై అగ్రకుల దురహంకారి బిజెపి కుట్రలను తిప్పికొట్టాలి

**బీసీ బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు**

**- సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ**




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :బ్రాహ్మణ , బనియా పార్టీగా పేరొందిన అగ్ర-కుల దురహంకార పక్షపాతి బీజేపీ ఓబీసీ రేజర్వేషన్లను రద్దు చేసే కుట్రలు చేస్తుందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ ఆరోపించారు. అప్పటి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఓబీసీ రిజర్వేషన్లపై మండల్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలనే నిర్ణయాన్ని బీజేపీ గట్టిగా వ్యతరేకించిందన్న విషయాన్నీ అయన గుర్తు చేసారు. తెలంగాణాలో బీసీ రేజర్వేషన్లపై బీజేపీ ద్వంద వైఖరి ప్రదర్శిస్తుందని తెలిపారు. హైదరాబాద్, హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో బుధవారం సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి సమావేశం సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఈ.టి. నరసింహ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ ఆర్ఎస్ఎస్, బిజెపి ల చరిత్ర ఎల్లప్పుడూ దళితులు, అణగారిన , వెనుకబడిన ప్రజలకు వ్యతిరేకంగా ఉంటుందని తెలిపారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలుకు వ్యతరేకిస్తుందని అన్నారు. బీసీలకు 42% రేజర్వేషన్లపై ఆర్డినెన్సు ను గవర్నర్ ఆమోదించకపోవడం బీజేపీ కుట్రలో భాగమేనని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతోపాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు స్టే విధించడం విచారకరమన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ సమావేశాలు నిర్వహించి, రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్ లో చేర్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని అయన డిమాండ్ చేసారు. బీసీ లకు న్యాయం పేరుతో ఈ నెల 18 న బీసీ జేఏసీ నిర్వహించే రాష్ట్ర బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలిపుతుందని, సిపిఐ శ్రేణులు బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలనీ ఈ.టి. నరసింహ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. ఛాయాదేవి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏం. నరసింహ, జి. చంద్ర మోహన్ గౌడ్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్ పడాల నలిని కాంపల్లి శ్రీనివాస్ మామిడి చెట్ల వెంకటస్వామి సలీమ్ ఖాన్,శంషుద్దీన్, మహమ్మద్ సలీం, ఉమర్ ఖాన్,కౌన్సిల్ సభ్యులు సక్రిబాయి,కొమురెల్లి బాబు,జేరిపోతుల కుమార్ మహమూద్, బాలకృష్ణ,నరేష్, బొడ్డుపల్లి కిషన్, వెంకటయ్య, జంగయ్య, చైతన్య,అనిల్,తిరుమలేశ్, సైఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న బిసి జెఎసి రాష్ట్ర బంద్‌కు సిపిఎం మద్దతు

● బిజెపి మాటల్లో తేనెలు వలికించి చేతల్లో విషము గక్కుతుంది ● సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటి సభ్యులు కీసరి నర్సిరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఈనెల 18వ తేదీన బంద్‌కు పిలుపునిచ్చిన బిసి సంఘాల పోరాటానికి సిపిఎం మద్దతు ప్రకటిస్తుందని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటి సభ్యులు కీసరి నర్సిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి పంపితే గవర్నర్‌తో అడ్డుకుంటుందని ఆయన ఆరోపించారు. బిసిల పట్ల ఎక్కడ లేని ప్రేమను వకలపోసే బిజెపి మాటల్లో తేనెను వలికించి చేతల్లో విషముగక్కుతుంద న్నారు. తక్షణమే కేంద్ర సర్కార్ తన గవర్నర్ బిల్లును ఆమోదించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చి ఆమోదించే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని ఈ సందర్భంగా కీసరి నర్సిరెడ్డి పేర్కొన్నారు. ఈనెల 18న జరిగే బిసి జెఎసి బంద్‌కు సిపిఎం పూర్తి మద్దతు ప్రకటిస్తుందని బుధవారం జరిగిన హయత్‌నగర్ సర్కిల్ కమిటి సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకన్న, ఎం. వీరయ్య, ముషం నరహరి, సత్యనారాయణ, పిసాటి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఆహ్వానం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీశ్రీ ఎల్లమ్మ పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు బుధవారం మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిజాంపేట్ లో జరిగే శ్రీశ్రీ ఎల్లమ్మ పోచమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవమునకు ముఖ్య అతిథిగా హాజరు కాగలరని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆవుల పావని జగన్ యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపి చామలకు సంరెడ్డి భుజంగరెడ్డి శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రెడ్డి సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు సంరెడ్డి భుజంగరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా పర్యటనను ముగించుకొని వచ్చిన కిరణ్‌కుమార్‌రెడ్డిని పెద్ద అంబర్‌పేటలోని క్యాంప్ కార్యాలయంలో కలిసిన భుజంగరెడ్డి శాలువాతో సత్కరించారు.

## విదేశాలలో ఉన్నత విద్య కోసం టి కాలేజి దేస్ ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ ఫెయిర్




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించే తెలుగు విద్యార్థుల కోసం టీ కాలేజీ దేస్ ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ ఫేర్ నీ నిర్వహించారు. బాచుపల్లి లోని గోకరాజ్ రంగరాజ్ ఫార్మ కాలేజీలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంచి విద్యార్థుల నుంచి స్పందన వచ్చింది. ఈ ఫెయిర్ కి 12 దేశాల నుంచి 45 మంది ప్రతినిధులు హాజరయ్యారు. విదేశాలలో ఫార్మా ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు ఇది మంచి సదా అవకాశమని టీ కాలేజ్ దేస్ డైరెక్టర్ సంతోష్ గుప్తా, సంజయ్ గుప్తా తెలిపారు. ప్రస్తుతం అమెరికాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అనేక మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదని ఆయన తెలిపారు. అనేకమంది విద్యార్థుల్లో కొన్ని అపోహలు ఉన్నాయని వాటిని తొలగించేందుకే ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించినట్లు ఆయన వివరించారు. ఇందులో దాదాపుగా 500 మంది పైగా విద్యార్థులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా విదేశాల్లో సైతం ఉచిత విద్యను అందిస్తున్నారని ఇందులో ఆ కాలేజీలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు. విద్యార్థులు ఎవరికి ఎలాంటి సందేహాలు ఉన్న ఆయా యూనివర్సిటీలకు సంబంధించిన యూనివర్సిటీ ప్రతినిధులతో నేరుగా మాట్లాడుకునే అవకాశం కల్పించినట్లు ఆయన వివరించారు..

## సేవ దృక్పథం కలవాడు నవీన్ యాదవ్

**చిన్నశ్రీశైలం యాదవ్‌తో తనకున్న అనుబంధం కేవలం స్నేహం కాదని, అది కుటుంబ బంధంతో కూడినదని వెల్లడించిన సినీ యాక్టర్ సుమన్**





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: నవీన్ యాదవ్ మంచి ఆలోచనల గల వ్యక్తి అని, సేవ దృక్పథంలో లో ముందుకెళ్తున్న యువ శక్తి నవీన్ యాదవ్ అని ప్రముఖ సిన్ యాక్టర్ సుమన్ పేర్కొన్నారు. ప్రముఖ నటుడు సుమన్, చిన్నశ్రీశైలం యాదవ్‌తో తనకున్న అనుబంధం కేవలం స్నేహం కాదని, అది కుటుంబ బంధంతో కూడినదని వెల్లడించారు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. శ్రీశైలం యాదవ్‌తో తన ఆత్మీయత గురించి మాట్లాడుతూ శ్రీశైలం యాదవ్ నాకు నిజంగా అన్నదమ్ముల వంటివారు. ఆయన గురించి మాట్లాడే ప్రతి మాటలోనూ నా ఆప్యాయత కనిపిస్తుంది అని అన్నారు.

**"మేమిద్దరం ఫ్యామిలీ ఫ్రెండ్స్":** మేము ఫ్యామిలీ ఫ్రెండ్స్ (కుటుంబ స్నేహితులం). ఆయన నన్ను తమ ఇంటిలోని ప్రతి శుభకార్యానికి ఆహ్వానిస్తారు. నాకు షూటింగ్ వల్ల వీలు కాకపోయినా, మా కుటుంబ సభ్యులను పంపిస్తాను. వారు విడిగా కూడా కలుసుకుంటూ ఉంటారు, నేను కూడా వెళ్తుంటానని తెలిపారు.

ఆ **సహాయం మరువలేనిది:**శ్రీశైలం యాదవ్ తన జీవితంలో చేసిన సహాయాన్ని సుమన్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. "ఆయన నాకు చాలా సహాయం చేశారు. నా జీవితంలో ఎవరైతే నాకు సహాయం చేస్తారో, నేను వారిని ఎప్పటికీ మర్చిపోను," అని సుమన్ ఉద్వేగంగా తెలిపారు. దీనిని బట్టి, హీరో సుమన్ మరియు చిన్నశ్రీశైలం యాదవ్ మధ్య ఉన్నది కేవలం వృత్తిపరమైన సంబంధం కాదని, అది ఒక బలమైన మరియు భావోద్వేగపూరితమైన కుటుంబ అనుబంధం అని తేలింది.

# బండ్లగూడ మండలం కందికల్ గ్రామం" గ్రామ పాలన అధికారి"గావిధులు నిర్వహిస్తున్న కడుమూరి చంద్రయ్య



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బండ్లగూడ మండలం కందికల్ గ్రామం గ్రామ పాలన అధికారిగా కడుమూరి చంద్రయ్య సెప్టెంబరు నెల,23వ తేదిన, మండల తహసిల్దార్ ప్రవీణ్‌కుమార్ తనకు అప్పగించిన విధులను ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. గతంలో ఇదే మండలంలో వి.ఆర్.ఓగా. విధులు నిర్వహించడమేగాక,వి.ఆర్ .ఓ.అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు గాకూడ కడుమూరి చంద్రయ్య పనిచేశారు. అప్పటి బి.ఆర్.ఎస్. రాష్ట్ర ప్రభుత్వం వి.ఆర్.ఓ. వ్యవస్థను రద్దుచేసి,వారిని ప్రత్యామ్నాయంగా ఇతర శాఖల్లో నియమించిన విషయం ప్రజలకు తెలిసిందే. అందులో భాగంగా కె. చంద్రయ్య మూడున్నర ఏళ్ళపాటు నాంపల్లి చంద్రవిహార్‌లోని వినియోగదారుల కోర్టులో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇటీవలే ఇతర శాఖల్లో విధులు నిర్వహిస్తున్న వి.ఆర్.ఓ.లను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా,వి.ఆర్.ఓ. స్థానంలో కొత్తగా "గ్రామ పాలనా అధికారి (జి.పి.ఓ.)"గా గుర్తించి, వారిని తిరిగి రెవెన్యూ శాఖల్లో నియమించిన విషయం అందరికి తెలిసిందే. బండ్లగూడ మండలం కందికల్ గ్రామం నూతన "గ్రామ పాలన అధికారి"గా కడుమూరి చంద్రయ్య తనకు అప్పగించిన విధులను ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.

## మనసురాబాద్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తాం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తామని జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లో లీడర్, స్థానిక కార్పొరేటర్ నరసింహారెడ్డి అన్నారు. బుధవారం ఆటోనగర్, మనసురాబాద్ హిందూ స్మశాన వాటికలో పనులను ఆయన పరిశీలించారు. జిహెచ్‌ఎంసి నిధులు రూ.50.50 లక్షలతో అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పరిసర కాలనీ సంక్షేమ సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తో షేక్ పేట ఎమ్మార్వో కార్యాలయం లో నామినేషన్ దాఖలు చేశారు. మాగంటి సునీత గోపీనాథ్ కి మద్దతుగా కేటీఆర్, విష్ణు వర్ధన్ రెడ్డి, రావుల శ్రీధర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ముందుగా నామినేషన్ పత్రాలకు ప్రథమ పూజ జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి వద్ద పెట్టి ప్రత్యేక పూజ అనంతరం అమ్మవారి ఆశీర్వచనంతో పాటు ప్రసాదాన్ని ఆలయ అర్చకులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత కి అందజేశారు. సునీత భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ఆశీర్వచనాలు అర్చక పురోహితులు ఆశీర్వదించారు. అనంతరం తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా మాగంటి సునీత కలిశారు. తెలంగాణ భవన్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళి ఎమ్మెల్యే అభ్యర్థి సునీత అర్పించారు.

## సికింద్రాబాద్ జిల్లా ఎస్సీ విభాగం కన్వీనర్‌గా సులుగురు శివశంకర్



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం కన్వీనర్‌గా ఎర్రగడ్డ డివిజన్ ఓల్డ్ సుల్తాన్‌నగర్‌కు చెందిన సులుగురు శివ శంకర్ నియమితులు అయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మెన్ సాయి మధుకర్ బుదవారం శవ శంకర్‌కు నియామకపత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగ శివ శంకర్ మాట్లాడుతూ నేను ఎస్సీల సంక్షేమానికి పాటుపడుతూ అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న నమ్మకంతో లభించిన ఈ పదవి ద్వార నాకు ఎంతో బాధ్యత పెరిగింది. ఈ పదవి రావడానికి సహాకరించిన రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మెన్ నాగరి ప్రీతం, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, కెంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి అజారుద్దీన్, జిల్లా చైర్మెన్ మధుకర్‌లకు శివ శంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వీటీ మార్కెట్స్ 'ఇన్వెస్ట్ ఇన్ గ్రేట్నెస్'ను ప్రోత్సహించడానికి పోర్చుగీస్ ఫుట్‌బాల్ ఫెడరేషన్‌తో భాగస్వామ్యం




హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ప్రపం చానికి ప్రసిద్ధి గల ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫాం అయిన వీటీ మార్కెట్స్, మిడిల్ ఈస్ట్, నార్త్ ఆఫ్రికా (మీనా) ప్రాంతంలో ప్రత్యేక అధికారిక ట్రేడింగ్ భాగస్వామిగా మారడానికి పోర్చుగీస్ ఫుట్‌బాల్ ఫెడరేషన్‌తో ఒక ప్రసిద్ధ భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం కంపెనీ ప్రాంతీయ విస్తరణలో ముఖ్యమైన అడుగు అని చెప్పవచ్చు. ఇది వీటీ మార్కెట్స్ దుబాయ్ ఇటీవల యుఎఇ సెక్యూరిటీస్ అండ్ కమోడిటీస్ అథారిటీ ( హెచ్‌సిఎ) ద్వారా క్యాటగిరీ 5 లైసెన్స్ పొందిన సందర్భానికి అనుగుణంగా వచ్చింది."ఇన్వెస్ట్ ఇన్ గ్రేట్నెస్'ను" కేవలం ఒక నినాదం మాత్రమే కాదు, ఈ భాగస్వామ్యాన్ని నిర్వచించే ప్రధాన సిద్ధాంతం కూడా. పోర్చుగీస్ ఫుట్‌బాల్ అన్ని కాలాలుగా అత్యుత్తమత, ఉత్సాహం, స్థిరత్వంకి ప్రతీక. యూసెబియో, లూయిస్ ఫిగో, రుయ్ కోస్తా వంటి లెజెండ్స్ నుండి ప్రస్తుత స్టార్ ఆటగాళ్లైన క్రిస్టియానో రోనాల్డో, బ్రునో ఫెర్నాండ్స్, బెర్నార్డో సిల్వా, విటింహా, జోసె ఫెలిక్స్, రూబెన్ డియాస్ వరకూ ఈ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. ఇదే విధంగా, వీటీ మార్కెట్స్ కూడా నాణ్యతతో కూడిన, విశ్వసనీయమైన ట్రేడింగ్ ప్లాట్‌ఫాం గా తన ప్రతిష్టను సంపాదించింది. పోర్చుగల్ ప్రపంచ స్థాయి ఫుట్‌బాల్ ఆటగాళ్లను ఉత్పత్తి చేస్తూనే ఉన్నట్లే, వీటీ మార్కెట్స్ కూడా ఆర్థిక మార్కెట్లలో ప్రపంచ స్థాయి ప్రమాణాలను సృష్టించడం కొనసాగిస్తుంది. కాబట్టి ఈ భాగస్వామ్యం సహజమైన సారూప్యం ని ఏర్పరుస్తుంది.పోర్చుగీస్ ఫుట్ బాల్ ఫెడరేషన్ యొక్క ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు, మీనాలో బలమైన ఫాలో యింగ్ వీటీ మార్కెట్స్ కు కొత్త ప్రేక్షకులతో చేరడానికి శక్తివంతమైన వేదికను అందిస్తుంది. థీమ్-ఆధారిత ట్రేడింగ్ ప్రచారాలు మరియు ఇంటరాక్టివ్ ఫ్యాన్ యాక్టివేషన్ల ద్వారా, ఈ భాగస్వామ్యం సమాజాలను ఫుట్‌బాల్ అనుభవించే కొత్త మార్గాలను మరియు ఆర్థిక మార్కెట్లలో అవకాశాలను పరిశీలించే అవకాశాలను అందిస్తుంది.వీటీ మార్కెట్స్ గ్లోబల్ మార్కెటింగ్ హెడ్ డాండెలిన్ కోహ్ మాట్లాడుతూ, మిడిల్ ఈస్ట్, నార్త్ ఆఫ్రికా ప్రాంతానికి వినూత్న, ఆసక్తికరమైన ట్రేడింగ్ అనుభవాన్ని తీసుకురావడానికి పోర్చుగీస్ ఫుట్‌బాల్ ఫెడరేషన్‌తో భాగస్వామ్యం అవ్వడం మాకు సంతోషంగా ఉంది. ఆర్థిక వ్యవహారాలు, క్రీడల ప్రపంచాలను కలిపే ప్రత్యేక అవకాశాలను ఇవ్వడం మా కట్టుబాటును ప్రతిబింబిస్తుంది. ఇది మా ప్రాంతీయ విస్తరణకు మైల్ స్టోన్, అలాగే మా క్లయింట్లు, ఫ్యాన్స్‌కు అత్యుత్తమ విలువను అందించడానికి ఒక ముఖ్యమైన అడుగు అని అన్నారు. ఎఫ్‌పిఎఫ్ కమర్షియల్ డైరెక్టర్ జోసె మెడిరోస్ కార్డోసో మాట్లాడుతూ.."మా జాతీయ జట్టు శక్తి, ప్రతిష్టను ప్రతిబింబించే వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా పోర్చుగీస్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ అంతర్జాతీయ గుర్తింపును బలోపేతం చేసుకుంటోంది. వీటీ మార్కెట్స్‌తో మీనా ప్రాంతంలో ఉన్న ఈ భాగస్వామ్యం, ఆ ప్రాంతంలోని మిలియన్ల ఫ్యాన్స్‌ను ఫుట్‌బాల్‌కు మరింత దగ్గరగా తీసుకురావడానికి సహాయ పడుతుంది. ఈ భాగస్వామ్యం ఫ్యాన్స్ కోసం ప్రత్యేక అనుభవాలను సృష్టి స్తుంది. ఫుట్‌బాల్, కొత్త ప్రేక్షకుల మధ్య సంబంధాన్ని మరింత బలపరుస్తుంది అని అన్నారు.

## కుమ్మరి బస్తిలో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజిగిరి కుమ్మ రి బస్తిలో బుధవారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ పర్యటించారు. పలుచోట్ల స్ట్రీట్ లైట్లు వెలగట్లేదని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ వెంటనే స్పందించి, సంబంధిత సిబ్బందిని పిలిపించి బాగు చేయించారు. ఎర్తింగ్ కు గురై షాక్ వస్తున్న ఇనుప పోల్స్ ను మార్చాలని ఎలక్ట్రిసిటీ ఏ.డి.ఈ చంద్రశేఖర్ కు, కార్పొరేటర్ ఫోన్ చేశారు. స్థానిక శివాజీ పార్కులో మెయింటె నెన్స్ కి సంబంధించి ఆర్టికల్చర్ డిపార్ట్ మెంట్ వారు నెలసరి చెల్లించాల్సిన 7వేల రూపాయలు వెంటనే కాలనీవాసులకు అందజేయాలని కార్పొరేటర్ శ్రవణ్, అధికారు లను కోరారు. ఈ కార్యక్రమంలో స్ట్రీట్ లైట్స్ సిబ్బంది నరసింహ, విజయ్ కుమార్, కాలనీ వాసులు జై కృష్ణ, అశోక్, శంకర్,అంజి, ఆనం ద్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్‌రెడ్డినగర్‌లో మాన్సూన్ స్పెషల్ డ్రైవ్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని విజయపురికాలనీ, మెడికల్ అండ్ హెల్త్ కాలనీలలో నిర్వహించిన మన్సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. కాలనీలలో ఏర్పడే సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించి కాలనీలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం కోసం మన్సూన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా కార్పోరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిఈ నీలిమ, మెడికల్ అండ్ హెల్త్ కాలనీ అధ్యక్షులు మూర్తి, విజయపురి కాలనీ ఫేస్ - 2 అధ్యక్షులు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి జగన్మోహన్, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌శర్మ, మహేందర్‌రెడ్డి, విజయ్, మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## యూనిబిక్ ఫుడ్స్ కొత్త సీఈఓగా అజయ్ బతీజా



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ కుకీస్, బిస్కెట్లు, స్నాక్ ఉత్పత్తుల సంస్థ యూనిబిక్ ఫుడ్స్ తన కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా అజయ్ బతీజాను నియమించింది. ఎఫ్‌ఎంసీజీ, పానీయాల రంగాల్లో రెండు దశాబ్దాల అనుభవం కలిగిన అజయ్ బతీజా, ద కోకా-కోలా కంపెనీలో 18 ఏళ్లకు పైగా కీలక పదవుల్లో పనిచేశారు. ఇండియా, సౌత్ ఆసియా దేశాల మార్కెట్లలో బ్రాండ్ వ్యూహాలకు దిశానిర్దేశం చేశారు. యూనిబిక్ ఫుడ్స్ చైర్మన్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ "బ్రాండ్ బిల్డింగ్, మార్కెటింగ్, లీడర్‌షిప్‌లో అజయ్ అనుభవం సంస్థ అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఆయన నాయకత్వంలో యూనిబిక్ కొత్త ఉత్పత్తులు, కొత్త మార్కెట్లలో విస్తరిస్తుందని విశ్వాసం ఉంది" అన్నారు. సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన అజయ్ బతీజా మాట్లాడుతూ "యూనిబిక్ అభివృద్ధి కొత్త దశకు నాయకత్వం వహించడం గర్వంగా ఉంది. వేగంగా మారుతున్న ఎఫ్‌ఎంసీజీ రంగంలో ఇన్నోవేషన్, నాణ్యత, రుచుల విలువలను కొనసాగిస్తూ, యూనిబిక్‌ను ప్రతి ఇంటి పేరు చేసే దిశగా కృషి చేస్తాము" అన్నారు.

బెంగళూరులో ప్రధాన కేంద్రంగా ఉన్న యూనిబిక్ వైర్-కట్ కుకీస్ పరిచయం చేసిన తొలి సంస్థ. ప్రస్తుతం 40కిపైగా రుచులలో ఉత్పత్తులు అందిస్తూ, 25 దేశాలకు ఎగుమతి చేస్తోంది. హైదరాబాద్‌లో ఉన్న ఆధునిక ఉత్పత్తి కేంద్రం భారత్‌లోనే అతి పెద్ద వైర్-కట్ కుకీ ప్లాంట్‌గా గుర్తింపు పొందింది.

# విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తిస్తే అద్భుతమైన ప్రగతిని సాధిస్తారు

## ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94 వ జయంతి ఉత్సవాలను ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా "ఎంపవరింగ్ స్టూడెంట్స్ టు బి ఏజెంట్స్ ఆఫ్ చేంజ్" అంటే మార్పుకు ప్రతినిధులుగా విద్యార్థులను శక్తివంతం చేయడం అంశంపైన గచ్చిబౌలి ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా లోని స్కూల్ అఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ లో బుధవారం రోజు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సమక్షంలో జరిగిన ఈ ఉత్సవాల్లో మొదట కేక్ ను కట్ చేసి అబ్దుల్ కలాం గారి గురించిన వివరాలను కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు వివరించారు. ఉత్తమమైన వృత్తిని నిర్మించుకోవడానికి విద్య మాత్రమే శాంతియుత పరిష్కార మార్గమన్నారు. కలాం తన జీవితకాలంలో ఒక లక్ష మంది విద్యార్థులతో మాట్లాడనుకుని ప్రణాళికలు వేసుకున్నాడని. ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను , ఉపయోగించి విజయంతో ఆకాశాన్ని వెలిగించేలా చేయడమే అతని కలగా నిర్ణయించుకున్నాడన్నారు. సమాజ మార్పులో విద్యార్థుల పాత్ర గణనీయమైనదని, దేశ భవిష్యత్తును మలచగల సామర్థ్యం విదార్థులకు మాత్రమే ఉంటుందన్నారని రామేశ్వర్ రావు అన్నారు 1931 అక్టోబరు 15 తమిళనాడు లోని రామేశ్వరంలో జన్మించిన ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ భౌతిక శాస్త్రం అభ్యసించి, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ గా ఎదిగాడని, ఇస్రో లో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేసి, హైదరాబాద్ లోని డిఫెన్స్ రీసెర్చ్ లేబొరేటరీ లో శాస్త్రవేత్తగా పనిచే స్తూనే బాలిస్టిక్ క్షిపణి ప్రయోగాలతో ఇండియన్ మిస్సైల్ మ్యాన్ గా ప్రసిద్ధి పొందాడని డాక్టర్ రామేశ్వర్ రావు అన్నారు. హైదరాబాద్ డి ఆర్. డి.ఓ లో పనిచేస్తున్నప్పుడు డాక్టర్ కలాం



ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ కు ఫ్యాకల్టీ గా వచ్చిన జ్ఞాపకాలను డాక్టర్ రామేశ్వర్ రావు విద్యార్థులకు తెలియచేసారు. భారత 11 వ రాష్ట్రపతిగా ఎదిగిన డాక్టర్ అబ్దుల్ కలాం 2015లో మరణించారని, విలువలతో కూడిన జీవిత%శీ%తో యువతకు స్ఫూర్తినిచ్చిన విజ్ఞాన వేత్త, భారత క్షిపణి పితామహుడు భారత రత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని వరల్డ్ స్టూడెంట్ డే గా జరుపుకోవడం ఆయనకు విద్యార్థులు ఇస్తున్న నిజమైన గౌరవమన్నారు కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అశోక్ మాట్లాడుతూ డాక్టర్ అబ్దుల్ కలాం మేధస్సును, అయనసాధించిన విజయాలను గుర్తించి ప్రపంచంలోని వివిధ యానివర్సిటీలకు చెందిన 40 డాక్టరేట్లతో పాటుగా భారత ప్రభుత్వ అత్యున్నత పురస్కారం భారత రత్న 1997లోనే భారత ప్రభుత్వం డాక్టర్ అబ్దుల్ కలాం గారికి ప్రదానం చేశారన్నారు. పవర్ అండ్ ఎనర్జీ హెడ్ ఉబ్బ విద్యాసాగర్ మాట్లాడుతూ రామేశ్వరం, న్యూ ఢిల్లీ, తిరువనంతపురం లోని డాక్టర్ కలాం గారి ప్రదర్శన శాలను విద్యార్థులు తమ జీవితకాలంలో ఒక్కసారైనా చూడాలని. అబ్దుల్ కలాం జీవితకాలంలో సాధించిన విజయాలను ఆ ప్రదర్శన శాలలో వుంచారన్నారు. కాలేజీ చీఫ్ ఎస్. లక్ష్మి కాంత రావు, డాక్టర్ పి.రాజారావులు మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి, మేధావి డాక్టర్ అబ్దుల్ కలాం గురించి ప్రతి విద్యార్థి నేర్చుకోవాల్సిన గుణాలు ఎన్నో వున్నాయన్నారు. సింప్లిసిటీ, మేధస్సు, దయాగుణం, దేశాభివృద్ధి ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉంటాయని,. వాటిని ప్రేరణగా తీసుకోవడం ప్రతి విద్యార్థికి అవసరమన్నారు. సమావేశంలో విద్యార్థి సుశీల కూడా మాట్లాడారు. ఈ సందర్భంగా కాలేజ్ స్టాఫ్, ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. బసవలింగం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య %ూ%. సుధాకర్ బాబు మాట్లాడుతూ భారతరత్న అబ్దుల్ కలాం జన్మదినోత్సవాన్ని జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అందుకు కారణం విద్య పట్ల ఆయనకు ఉన్న లోతైన నిబద్ధత, విద్యార్థులతో ఆయనకు ఉన్న అనుబంధమేనని అన్నారు. సమాజంలో విద్యార్థుల ప్రాముఖ్యతను తెలియజేసేందుకు జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఈరోజు జరుపుకుంటున్నామని అన్నారు. భారతదేశ 11వ రాష్ట్రపతిగా, భారత అంతరిక్ష, సైనిక పరిశోధనల పురోగతికి గణనీయమైన కృషి చేసిన అత్యుత్తమ విద్యా వేత్తలలో కలాం ఒకరని అన్నారు. భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి. చేతి రాత బాగుండాలి. నిత్యం పుస్తక పఠనం చేయాలి. విద్య తోనే జ్ఞానం, ధైర్యం కలుగుతాయి. అప్పుడే మనం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడి విజయం సాధించగ



లుగుతాం. అదే మనం కలాంకి అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి, నరోత్తమ రెడ్డి, చంద్రశేఖర్, మంగ, రోజమ్మ, విద్యార్థిని, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు, శివరామకృష్ణ, విష్ణుప్రసాద్, జనార్ధన్, పాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ సవరణతోనే రిజర్వేషన్లకు రక్షణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాజ్యాంగ సవరణ లేకుండా, 9 వ షెడ్యూల్లో చేర్చకుండా 42 శాతం రిజర్వేషన్లకు రక్షణ కల్పించలేమని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకల నరేందర్ గౌడ్ అన్నారు. ఈ మేరకు బుధవారం బీసీ నేతలతో కలిసి బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మీడియాతో మాట్లాడారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల కల్పనకు రాజ్యాంగ సవరణ 103 చేసినట్లుగానే, బీసీల రిజర్వేషన్లకు కూడా కేంద్ర ప్రభుత్వం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 9 కు గెజిట్ చేయకుండానే నోటిఫికేషన్ జారీ చేయడం హైకోర్టు ఆగ్రహానికి గురికావాల్సి వచ్చిందని అన్నారు. ప్రభుత్వం తరఫున న్యాయవాదులు సరైన వాదనలు వినిపిస్తే స్టే వచ్చేది కాదని అభిప్రాయపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీల రిజర్వేషన్లపై మౌనం వహించడం తగదని విమర్శించారు. బిజెపి, కాంగ్రెస్ వారు వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగ సవరణ బిల్లును పెట్టాలని కోరారు. రాజ్ భవన్, రాష్ట్రపతి భవన్ వేదికగా బీసీలపై కుట్రలు జరుగుతున్నాయని వెల్లడించారు. వీటిని ఎదుర్కొనేందుకు బీసీలంతా ఐక్యమై ఈనెల 23న రాజభవన్ ని ముట్టడిస్తున్నామని చెప్పారు. అనంతరం 25న రౌండ్ టేబుల్ సమావేశం , 26న బీసీల మహా ప్రదర్శన, 28న బిజెపి రాష్ట్ర కార్యాలయం దిగ్బంధం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. త్వరలో బిల్లు మద్దతు కై మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్, నితీష్ కుమార్ లను కలవనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర శ్రీహరి గౌడ్ ,గిరి గాని బిక్షపతి , కార్యదర్శి ఎర్రం సంజీవ, దొంగిలి శ్రీనివాస్, పులియ గారి సరిత, అంబాదాస్ జ్యోతి గౌడ్, సంతోషిమాత, నరసింహులు గౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు

# అక్రమ కట్టడాలను సహించేది లేదు

### ప్రజా ప్రయోజన పనుల కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

### కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: లింగోజిగూడ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా నుండి గ్లోబల్ రోడ్ వైపుకు వెళ్లే మార్గంలో, సమతా కాలనీ మూల మలుపు వద్ద ఇంటి ముందు గ్రానైట్‌తో బేస్‌మెంట్ కట్టడం వలన వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పలు మార్లు స్థానికులు సూచించినప్పటికీ, ఇంటి యజమాని స్పందించకపోవడంతో బుధవారం కార్పొరేటర్ ధర్పల్లి స్వయంగా వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు జిహెచ్ఎంసి మరియు హైడ్రా విభాగ సిబ్బంది కూడా అక్కడికి చేరుకుని, సంబంధిత ఎన్‌క్రోచ్‌మెంట్‌ను తక్షణమే తొలగించే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు మీద ఎలాంటి నిర్మాణాలు, అడ్డంకులు కట్టకూడదు. ఈ విధంగా రోడ్డుపై ఎవరైనా ఎన్‌క్రోచ్ చేస్తే, అది ఎవరైనా అయినా సరే, తప్పకుండా తొలగిస్తాం. ప్రజలందరూ సామూహిక ప్రయోజనం కోసం సహకరించాలి," అని పిలుపునిచ్చారు.ప్రజలు కూడా కార్పొరేటర్ చర్యలను అభినందిస్తూ, ఈ సమస్యకు వెంటనే స్పందించి పరిష్కారం చూపినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# కుత్బుల్లాపూర్ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి సారెగూడెంలో 17 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం ద్వారా సమీప కాలనీల వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, నాయకులు బాల్ రాజ్, శ్రీశైలం, వీరస్వామి, శ్రీను, నాగార్జున, మల్లేష్, దర్శన్, సత్యనారి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# దేవాలయాన్ని తలపిస్తున్న మాస్ కార్యాలయం

- బీసీల రిజర్వేషన్లు అమలు చేసేంతవరకు పోరాటం చేయాల్సిందే
- మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రధాన కార్యాలయంలో మందకృష్ణ మాదిగ
- మన ఆలోచన సాధన సమితి (మాస్) చవ్యవస్థాపకబిఅధ్యక్షులు కటకం నర్సింగ రావు
- బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్
- బీసీ జేఏసీ వైస్ చైర్మన్ విజేఆర్ నారగోని
- కో చైర్మన్ రాజారాం యాదవ్ యాదవ్



హైదరాబాద్, మేజర్ న్యూస్:మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ మన ఆలోచన సాధన సమితి ప్రధాన కార్యాలయంలో బహుజన సంఘాలన్నీ ఒకే వేదిక మీద ఉండడం చాలా మంచి పరిణామమని, రాబోయే రోజులలో రాష్ట్రం లో ఉన్న బడుగు బలహీన వర్గాలకు రావలసిన రాజకీయ, ఉద్యోగా సామాజిక, హక్కులపై తెలంగాణలో పెద్ద ఎత్తున ఉద్యమం ఇక్కడ నుండే రాబోతుందని...అక్టోబర్ 18 శనివారం రోజు బీసీ జేఏసీ ఇచ్చిన బందు ఫర్ జస్టిస్ కి ఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు ఉంటుందని అలాగే, రాష్ట్రంలో ఉన్న, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలు ఈ బంద్ ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. మన ఆలోచన సాధన సమితి మాస్ ప్రధాన కార్యాలయాన్ని, 200 మంది కూర్చోగల కాన్ఫరెన్స్ హాల్ ని, చూసి అభినందించడం జరిగింది. బీసీ ఎస్సీ ఎస్టీ కుల సంఘాలకు సమావేశాలకు, మరియు, ఉద్యమాలకు ఈ యొక్క కార్యాలయం కేంద్ర బిందువుగా ఉంటుందని చెప్పడం జరిగింది. బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వర్కింగ్ మన ఆలోచన సాధన సమితి ప్రధాన కార్యాలయంలోకి రాగానే దేవాలయంలోకి వచ్చిన అనుభూతి వచ్చిందని... బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఇచ్చిన చబంద్బిఫర్బిజస్టిస్ మందకృష్ణ మాదిగ గారు చమాస్బివ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు గారు పూర్తి మద్దతు తెలపడంతో ఆనందం వ్యక్తం చేయడం జరిగింది... రానున్న రోజుల్లో బీసీ ఉద్యమంలో కటకం నర్సింగరావు పాత్ర గొప్పగా ఉంటుంది అని తెలపడం జరిగింది. వైస్ చైర్మన్ విజిఆర్ నారగోని మాట్లాడుతూ బీసీల న్యాయమైన కోరిక అయినా రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఈ నెల 18వ తేదీన బందును విజయవంతం చేసేందుకు తమ కార్యాలయానికి వచ్చిన మందకృష్ణ మాదిగ తో పాటు పలువురు బీసీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. కటకం నర్సింగ్ రావు తో కలిసి బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేశామని గుర్తు చేసుకోవడం జరిగింది. బీసీ జేఏసీలో కటకం నర్సింగ్ రావు ముఖ్య పాత్ర పోషించాలని కోరడం జరిగింది. కో చైర్మన్ రాజారాం యాదవ్ మాట్లాడుతూ బందు ఫర్ జస్టిస్ మద్దతు తెలిపిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారికి మరియు మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావుకి కృతజ్ఞతలు తెలపడం జరిగింది... మన ఆలోచన సాధన సమితి ప్రధాన కార్యాలయంలో బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాలు ఒకే వేదిక పైకి రావడం 42% రిజర్వేషన్ పై బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై గొంతు ఎత్తడం మంచి పరిణామం అని బీసీ జేఏసీ లో కటకం నర్సింగ్ రావు గారు కీలక బాధ్యత తీసుకోని ఉద్యమాని ముందుకు నడిపించాలి అని కోరడం జరిగింది. మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నరసింహారావు మాట్లాడుతూ మన ఆలోచన సాధన సమితి, ఏప్రిల్ 15-2025 రోజు, ఏ ఉద్దేశంతో అయితే ఆవిర్భవించిందో ఈరోజు అదే నిజమైందని ఆనందం వ్యక్తం చేయడం జరిగింది,, మందకృష్ణ మాదిగ, బీసీ జేఏసీ నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్, విజిఆర్ నారగోని, రాజారామ్ యాదవ్ గారు, ఒకే వేదిక పైకి వచ్చి గొంతు ఎత్తడం అది మన ఆలోచన సాధన సమితి వేదిక అవ్వడం చాలా సంతోషంగా ఉండి అని, రానున్న రోజులో బీసీ కులాలో చైతన్యం కోసం బీసీ ఎస్సి ఎస్టీ కులాలు అని కలిసి రాజ్యాధికారం వైపు నడిపించేందుకు మన ఆలోచన సాధన సమితి కృషి చేస్తుంది అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాస్ గౌరవాధ్యక్షులు గడ్డం నరసింహ గౌడ్, దొంత ఆనందం నేత, పూస నర్సింహా బెస్త, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, నేరెళ్ల దేవేందర్ జి, దుర్గా రాణి రజక, గుండ్ల ఆంజనేయులు గౌడ్, విద్యాసాగర్ జి, పంతంగి విఠలయ్య గౌడ్, శ్రీగాది కృష్ణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, గోద మల్లికార్జున గౌడ్, రాష్ట్ర కార్యదర్శులు భరద్వాజ్ ముదిరాజ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శిలు, పెద్దవూర బ్రహ్మయ్య, జక్కుల బాలరాజ్ యాదవ్ , శ్యామల యాదగిరి వంశ రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధులు మంగళిపల్లి శంకర్ గంగపుత్ర, సిలువేరు శంకర్ ప్రజాపతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నక్క కాశీనాథ్ నేత, కోశాధికారులు వడ్డేపల్లి దశరథ సాగర్, నాంపల్లి రవి ప్రజాపతి, సోషల్ మీడియా ఇన్చార్జ్ మహంకాళి సదాశివుడు గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కస్తూరి అశోక్, రాష్ట్ర కమిటీ సభ్యులు, బీసీ ఉద్యమకారులు రాష్ట్ర నాయకులు కనకల శ్యామ్ కురుమ, సీనియర్ జర్నలిస్ట్ కృష్ణ, బీసీ సంఘం నాయకులు మేధావులు ఉద్యమకారులు పాల్గొనడం జరిగింది.

## రూ.21.21 లక్షలను విడుదల చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా అమలులో ఉన్న ఎన్నికల ప్రవర్తనా నియమావళి కింద స్వాధీనం చేసుకున్న రూ.21.21 లక్షలను బుధవారం విడుదల చేసింది.జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ కె. మంగతాయారు అధ్యక్షతన గల కమిటీ జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో విచారణలు నిర్వహించింది. మొత్తం 5 కేసులకు సంబంధించిసాక్ష్యాధారాలు పరిశీలించింది.ఎన్నికలకు సంబంధం లేని నగదు అని రూఢి చేసుకున్న తర్వాత స్వాధీనం చేసుకున్న రూ.21,21,600/- నగదును విడుదల చేసింది.కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ పి. వెంకటేశ్వర్ రెడ్డి, సభ్యులు వసుంధర, వి శరత్ చంద్ర లు పాల్గొన్నారు.

## జూబ్లిహిల్స్‌లో...మల్కాజిగిరి నేతల ఇంటింటి ప్రచారం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీఆర్ ఎస్ పార్టీ, గ్రేటర్ లోని ఆ పార్టీ నాయకులను రంగంలోకి దింపింది. ఇందులో భాగంగా ...మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జూబ్లిహిల్స్ లో పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఆయన ఆదేశాల మేరకు గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తో పాటు మల్కాజిగిరికి చెందిన బీఆర్ఎస్ నేతలు , మాజీ కార్పోరేటర్ లు జూబ్లిహిల్స్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ అభ్యర్థి బుధవారం నామినేషన్ వేయడంతో బీఆర్ ఎస్ శ్రేణులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ మల్కాజిగిరి నియోజకవర్గంలోని తన అనుచరులతో కలిసి జూబ్లిహిల్స్ లోఎన్నికల ప్రచారానికి తరలి వెళ్లారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసగోని శ్రీనివాస్ గౌడ్, సూర్య ప్రకాష్, కేశెట్టి రాములు తదితరులు ఉన్నారు.

# ఉప ఎన్నిక నేపథ్యంలో ముమ్మరంగా తనిఖీలు

## రూ.10 లక్షలకుపైగా నగదు స్వాధీనం





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల పర్యవేక్షణ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు బుధవారం వేర్వేరు ప్రాంతాల్లో చేపట్టిన తనిఖీల్లో రూ.10 లక్షలకుపైగా అక్రమ నగదును స్వాధీనం చేసుకున్నాయి. అధికారుల వివరాల ప్రకారం, ఫ్లయింగ్ స్క్వాడ్ 3%ూ% బృందం అమీర్‌పేట్ ఎక్స్ రోడ్డులో వాహనాన్ని ఆపి రూ.1.50 లక్షలు స్వాధీనం చేసింది.ఫ్లయింగ్ స్క్వాడ్ 10%ూ% బృందం వెంకటగిరి కాలనీ రోడ్ నెం.2 వద్ద నిర్వహించిన తనిఖీల్లో రూ.2.30 లక్షలు స్వాధీనం చేసింది.ఇక ఫ్లయింగ్ స్క్వాడ్ 6%దీ% బృందం మధురానగర్‌లో రూ.6.50 లక్షలు స్వాధీనం చేసింది.స్వాధీనం చేసిన నగదును సంబంధిత పంజాగుట్ట, జూబ్లీహిల్స్, మధురానగర్ పోలీస్ స్టేషన్లకు అప్పగించారని ఎన్నికల అధికారులు తెలిపారు.

## డివిజన్‌లోని పార్కుల అభివృద్ధి పనులు..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ లోని పార్కుల అభివృద్ధి చర్యల్లో భాగంగా బుధవారం చిక్కడపల్లి లోని వివేకనగర్ పీపుల్స్ పార్క్ లో చేపట్టిన పనులను గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ పర్యవేక్షించారు.పార్క్ చుట్టూ కాంపౌండ్ వాల్, పెయింటింగ్,లైట్ల ఏర్పాట్లు తదితర పనులను త్వరలో పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని కార్పొరేటర్ గారు అన్నారు.డివిజన్ లోని అన్ని పార్కులను సుందరికరించేందుకు కావలిసిన ఏర్పాట్లు పూర్తి చేశామని,సీనియర్ సిటిజన్లకు,పిల్లలకు మరియు స్థానికులకు పార్కుల ద్వారా స్వచ్ఛమైన,ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఏ.వినయ్ కుమార్ , బిజెపి నేతలు పి.నర్సింగ్ రావు, ప్రశాంత్ మరియు పీపుల్స్ పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రేమ్ కుమార్,గణేష్, ఆంజనేయులు,సుబ్బారావు, జితేందర్,లింగరాజ్, రామచెందర్,రజినీకాంత్ పాల్గొన్నారు.

## ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల సహాయకులకు అన్నదానం చేసిన ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో బుధవారం అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగుల సహాయకులకు ట్రస్ట్ చైర్మన్,టిఎన్‌జివోస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీ పాల్గొని,రోగుల సహాయకులకు ,బంధువులకు స్వయంగా అన్నంను వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రులైన అసదుద్దీన్,అన్వరున్నీసా స్మారకార్థం ప్రతి వారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ సేవను భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో కొనసాగిస్తానని ఆయన చెప్పారు. కష్టాల్లోనున్న వారికి సహాయం చేయడం మనందరి కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ ప్రతినిధులు కురాడి శ్రీనివాస్,కె.ఆర్.రాజ్‌కుమార్,ఖాలీద్, ఈ.సి. సభ్యులు ముఖీమ్ ఖురేషి,తోపాటు యూనిట్ ప్రతినిధులు బి. శివకుమార్,చంద్రశేఖర్,శివ , మహ్మద్ వహీద్,మహ్మద్ ముస్తఫా షరీఫ్,మహ్మద్ హబీబ్ ఛావూష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇలాగైతే పూజలెలా చేయాలి?...స్వామినెలా సేవించాలి?

**పూజాదికాలను ఆటంకపరుస్తున్న భక్తురాలిపై చర్యలు తీసుకోండి మహాప్రభో!...**
**దేవాదాయ అధికారులకు, పోలీసులకు వెంగళరావునగర్ ఆలయ అర్చకుల వేడుకోలు**
**పరిస్థితి మారకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేపడతాం**
**తెలంగాణ అర్చక సమాఖ్య హెచ్చరిక**



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ప్రశాంతంగా పూజలు, అర్చనలు సాగాల్సిన ఆలయంలో ఓ భక్తురాలి నిర్వాకం మూలంగా ఆటంకాలు కలుగుతున్నాయని, తరచూ ఆమె బెదిరింపులకు తాము సవ్యంగా అర్చకత్వం చేయలేకపోతున్నామని ఆ ఆలయ అర్చకులు వాపోతున్నారు. సదరు భక్తురాలి ఆగడాలకు అడుకట్ట వేయకపోతే తాము ధర్నాకు దిగుతామని తెలంగాణ రాష్ట్ర అర్చక సమాఖ్య ఈ సందర్భంగా హెచ్చరించింది. ఈ మేరకు వెంగళరావునగర్ ప్రధాన రహదారిలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం రాష్ట్ర అర్చక సమాఖ్య జేఏసీ ప్రతినిధులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అర్చక సమాఖ్య చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ, గౌరవ అధ్యక్షులు బి.రామశర్మ మాట్లాడుతూ శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానానికి 2018 నుండి డాక్టర్ జయంతి అనే భక్తురాలు వస్తూ అతిగా, అనుచితంగా ప్రవర్తించడం వల్ల నాటి నుండి దేవాలయంలో అల్లర్లు, గొడవలు జరుగుతున్నాయని తెలిపారు. అంతేగాకుండ సుమారు అయిదేళ్ల క్రితం దసరా ఉత్సవాల్లో పూనకం వచ్చిన ఓ భక్తురాలిని సమీపంలో ఉన్న అర్చకులు వెంకటరత్నం ఆమె పడిపోకుండా కాపాడేందుకు పట్టుకుంటే అది తప్పుగా చిత్రీకరించి సస్పెండ్ చేయించిందని తెలిపారు. రెండేళ్ల తర్వాత తిరిగి విధులకు హాజరైన పూజారి ఆలయంలో ఇచ్చిన తీర్థ ప్రసాదాలు తీసుకోకుండా అవమానిస్తూ, నిందిస్తూ వస్తుందన్నారు. అంతేగాక 2018 నుంచి ఇప్పటి వరకు సదరు భక్తురాలు ఐదు మంది ఈఓలను బదిలీ చేయించిందన్నారు. ఆలయంలో మహా నైవేద్యం పెట్టిన తర్వాత గుడికి వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేయడం, ఘంటానాథం మోగనీయకుండా అడ్డుకోవడం, కాదంటే అర్చకులు, సిబ్బందిని బెదిరించి కేసులు పెట్టడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ విషయంపై దేవాదాయ శాఖ అధికారులకు పిర్యాదు చేసినా సర్దుకు పోవాలని చెబుతున్నారని వాపోయారు. ఒక వ్యక్తి పేరుతో పూజారి వెంకటరత్నం పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టిందని, విచారణలో అది అబద్దపు పిర్యాదని తేలిందని వివరించారు. అంతేగాకుండా గుడికి వచ్చే భక్తులకు కూడా ఇబ్బంది కలిగిస్తుంటే వారంతా సంతకాలు పెట్టి ఈమె ప్రవర్తనపై ఆలయ ఈవోకి రాత పూర్వకంగా ఇటీవల పిర్యాదు చేశారని తెలిపారు. దేవస్థానంలో పూజలు సక్రమంగా జరుగకుండా అర్చకులకు, ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈమెపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు వెస్ట్‌జోన్ డీసీపీ, పంజాగుట్ట ఏసీపీ, మధురానగర్ ఎస్‌హెచ్‌ఓకి తాము పిర్యాదు చేశామన్నారు. ఈ సమావేశంలో బాధిత పూజారి వెంకటరత్నం, అర్చకులు అంబా ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ నగర బహిష్కరణ




హయత్ నగర్, మేజర్ న్యూస్: శాంతిభద్రతలకు వివాదం కలిగించే చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్న ఓ రౌడీ షీటర్ను నగర బహిష్కరణ చేస్తున్నట్లు రాచకొండ సి పి సురేష్ బాబు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన వివరాలు వెల్లడించారు. అబ్దుల్లాపూర్మెట్ మండలం మన్నెగూడ లోని శ్లోక స్కూల్ దగ్గర తిరుమల హోమ్స్ లో నివాసం ఉంటున్న కొడుదుల నవీన్ రెడ్డి ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో దాడి, హత్యాయత్నం, క్రిమినల్ బెదిరింపులు, అల్లరి వంటి నేరాలతో సహా పలు క్రిమినల్ కేసులో నేరచరిత్ర ఉన్నదని, అతను ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ భయాందోళనలు సృష్టించడంలో ముందుంటున్నాడని పేర్కొన్నారు. అతని బెదిరింపుల కారణంగా ప్రజలు అతనికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పడానికి లేదా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి భయపడుతున్నారు. కావున, ఆదిభట్ల ఎస్హెచ్ఓ సమర్పించిన రికార్డులను పరిశీలించిన తర్వాత హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫస్లీ, సె క్షన్ 26 (1) నిబంధనల ప్రకారం రౌడీషీటర్ అయినా కుడుదుల నవీన్ రెడ్డిని రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధి నుంచి ఆరు నెలల పాటు బహిష్కరిస్తున్నట్లు సిపి వివరించారు.

## ప్రజా వెలుగు పార్టీ అభ్యర్థిగా ఎర్రోల్ల ప్రవీణ్ కుమార్ నామినేషన్



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి నవంబర్ 11న జరిగే శాసనసభ ఉప ఎన్నికల్లో ప్రజా వెలుగు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్‌కు చెందిన ఎర్రోల్ల ప్రవీన్ కుమార్ నామినేషన్ సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదర్థాలను అరికట్టడంతో పాటు ప్రజల కనీస అవసరాలైన త్రాగు నీరు, రోడ్లు, డ్రైనేజి, నిరంతర విద్యుత్ సరఫర ముఖ్యంగా పేదమద్య తరగతి ప్రజలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందాలన్నదే మా ఎజండా అని తెలియజేస్తు మన కోసం.. మార్పు కోసం మీ ముందుకు వస్తున్నాను ఆశీర్వదించండి అని నియోజకవర్గం ప్రజలను విజ్ఞప్తి చేశారు.

## శ్రీతుల్జా భవాని దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేకంగా మొక్కుబడులు చెల్లించుకున్న ఏస్సీ సెల్ మాజీ చైర్మన్ మిత్ర కృష్ణ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,రాష్ట్ర ఏస్సీ సెల్ మాజీ చైర్మన్ మిత్ర కృష్ణ ప్రత్యేకంగా చేవెళ్ళ ఏమ్మెల్యే కాలే యాదయ్యతోపాటు కార్వాన్ నియోజకవర్గంకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానులు,ఇతర ప్రాంతాలకు చెందిన ఆత్మీయులు,మిత్రులతోకల్సిప్రత్యేకంగా మహరాష్ట్ర రాష్ట్రం తుల్జాపూర్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ తుల్జా భవాని ఆలయంను దర్శించుకుని, అమ్మవారికి ప్రత్యేకంగా తన మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మిత్ర కృష్ణ తన తనయుడు అభిషేక్‌తోకల్సి ఇక్కడి అమ్మవారికి ప్రత్యేకంగా పట్టు చీర,వడి బియ్యంను సమర్పించుకుని అమ్మవారికి మొక్కుబడిని చెల్లించుకుని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పరమేశ్వరి సింగ్‌తోపాటు కృష్ణమూర్తి, పరమేశ్,మోహన్,బిక్షపతి,విక్కీ,పూజారి విజయ్,హరి,అరుణ్‌కుమార్,టీనా సింగ్,రవి,బొమ్మరాజు తదితరులు భారీ సంఖ్యలో అమ్మవారి ఆలయానికి విచ్చేసి,అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.

## లంకాల దీపక్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేతలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: త్వరలో జరుగబోయే జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలకు బీజేపీ అభ్యర్థిగా నియమితులైన లంకాల దీపక్‌రెడ్డికి ఆ పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వారంతా బుధవారం దీపక్‌రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు. దీపక్‌రెడ్డిని కలిసిన వారిలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ బీజేపీ సీనియర్ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్మోహన్, బడుగు సతీష్, నాగరాజ్, గణేశ్ తదితరులున్నారు.

## ఇంటర్నేషనల్ వైట్ కేన్ డే సేఫ్ వాక్‌లో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి పబ్లిక్ గార్డెన్ హజ్ హౌజ్ సమీపంలోని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి కార్యాలయంనుంచి సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిధ్యాలయంవరకు ఇంటర్నేషనల్ వైట్ కేన డే సందర్భంగా సేఫ్ట్ వాక్‌లో నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ముఖ్య అతిథిగా విచ్చేసి,స్వయంగా వాక్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ అంధుల హక్కులు, భద్రత,స్వావలంభనపై అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా అక్టోబరు,15న ఇంటర్నేషనల్ వైట్ కేన్ డేను నిర్వహిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. వైట్ కేస్ కేవలం ఒక కర్ర కాదని, అది అంధుల స్వతంత్రతకు, ధైర్యానికి,ఆత్మవిశ్వాసానికి ప్రతీకఅని ఆయన చెప్పారు. హైదరాబాద్ సిటీ పోలీస్ ప్రజల భద్రతలో భాగంగా వికలాంగుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ట్రాఫిక్ పోలీసులు పాదచారుల భద్రత, విజువల్ ఇంపెయిర్డ్ పర్సన్స్ సురక్షితంగా రోడ్డు దాటేందుకు సహాయం చేయడంపై దృష్టిని కేంద్రకరిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఫ్రెండ్లీ ఏన్విరాన్‌మెంట్ ఫర్ ది డిసబుల్డ్ (ఫెడ్) ప్రతినిధుల ఆధ్వర్యంలో భారీ ఏత్తున నిర్వహించినందుకు ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్,నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## డా. అబ్దుల్ కలామ్ జయంతి జీవిత చరిత్ర పుస్తకాన్ని లాంఛనంగా ఆవిష్కరించిన నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భారత మాజీ రాష్ట్రపతి,అణు శాస్త్రవేత్త డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని బుధవారం నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ పాల్గొని,అబ్దుల్ కలామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం డా. అబ్దుల్ కలామ్ జీవిత చరిత్రకు-రక్షణ రంగంలో ఆయన సమక్షంలో తయారుచేసిన మిస్సైయిల్ తయారి ఆయన పోషించి కీలక పాత్ర గురించి ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాన్ని ఆయన లాంఛనం ఆవిష్కరించారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ అణు శాస్త్రవేత్త అబ్దుల్ కలామ్ జీవితాన్ని నేటితరం యువత ఆదర్శంగా తీసుకుని, ఆయన ఆశయాల సాధనకు పాటుపడాలన్నారు. అబ్దుల్ కలాం అణు శాస్త్రవేత్తగా తన జీవితాన్ని అంకితంచేసి,దేశ రక్షణకు కావల్సిన ఎన్నో రకాల ఆయుధాలను స్వయంగా తన పరిశోధనద్వారా ఉత్పత్తిచేసి,దేశ రక్షణ శాఖకు అందజేసి,దేశ రక్షణకు ఎంతో కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కేర్ ఆసుపత్రి ఫౌండర్ డా. బి. సోమరాజు, ప్రొ. సందీప్ శుక్లా, ప్రొ. అరుణ్ తివారి,ప్రొ. రమేష్ లోగమాథన్, డా. కృష్ణ ఏదులతోపాటు పలువురు ఫ్యాకల్టీ విద్యార్థులు,ఐఐటి సిబ్బంది పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీత



దుండిగల్ మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్ తొలి సెట్ నామినేషన్ వేశారు. బుధవారం బిఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఆశీస్సులతో నామినేషన్ దాఖలు చేయడానికి బిఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ నగరంలోని తెలంగాణ భవన్ నుంచి బయల్దేరారు. ఈ కార్యక్రమంలో బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్‌ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేశారు.